ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 19, జూన్ 2026 8 పేజీలు



# నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**ఆర్ అండ్ ఆర్ ఇర్రిగేషన్ భూసేకరణ కమిషనర్ శివకుమార్**

**జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై జిల్లా కలెక్టర్ తో కలిసి అధికారులతో సమిక్షించిన కమిషనర్**

ఖమ్మం, జూన్ 18, ప్రభాతవార్త

జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్!!ఆర్, ఇర్రిగేషన్ భూసేకరణ కమీషనర్ కె. శివకుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి

16వ పేజీలో...

# అప్పుల ఊబిలో గూడెం కార్పొరేషన్?

## కమీషన్ల కక్కుర్తిలో అధికారులు




**కొత్తగూడెం కార్పొరేషన్ : ప్రభాతవార్త :** నగరపాలక సంస్థగా రూపాంతరం చెందినా కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పున్న అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని గూడెం కార్పొరేషన్ ను అప్పుల ఊబిలో కూరుకునేలా చేస్తున్నారంటూ పలువురు కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. అసలు అభివృద్ధి చేయాలంటే కచ్చితంగా విదేశీ బ్యాంకు నుండి అప్పు చేయక తప్పదని ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని తొందరపాటుతనంతో గూడెం కార్పొరేషన్ బ్యాంకుల్లో తాకట్టుపట్టే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తోంది. తన పక్కన ఏం జరుగుతుందో కూడా కార్పొరేటర్లు తెలుసుకునే లోపు అంతా అయిపోతుందని ఇకనైనా కళ్ళు తెరవండి అంటూ నగరవాసులు వేడుకుంటున్నారు. కమిషన్ల కక్కుర్తిలో అధికారులు ఏదైనా అభివృద్ధి పని జరగాలంటే టెండర్ ద్వారా పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ అధికారులకు కమిషన్ ఇస్తాడనేది అందరికీ తెలిసిన విషయమే. అయితే కోట్ల రూపాయలటిఎండిపి తెచ్చే విషయంలో కూడా అధికారులకు కమిషన్ వస్తుందనేది ఇప్పుడు చర్చనీ అంశంగా మారింది.

2వ పేజీలో...

నగరంలో సరిపడా ఆదాయ వనరులు లేకపోయినా కార్పొరేషన్ల అభివృద్ధి కోసం కోట్ల నిధులు అప్పుగా తీసుకొచ్చి వాటికి వడ్డీ ఎలా కట్టాలో కూడా తెలియకపోయినా కానీ ఏకపక్ష నిర్ణయాలతో అధికారులు తమకు కమిషన్లు బాగానే వస్తాయని ఆలోచించి ఇలాంటి దారుణానికి పాల్పడుతున్నారు అంటూ కొంతమంది కార్పొరేటర్లు ధ్వజమెత్తుతున్నారు. అసలు అప్పుచేసి అభివృద్ధి చేయకండి అంటూ కార్పొరేటర్లు నగరవాసులు అధికారులకు

**విదేశీ బ్యాంకుల తాకట్టులో గూడెం**

**ఏకపక్ష నిర్ణయాలతో భారీ నష్టం.?**

**పార్టీ కార్పొరేటర్లు కళ్ళు తెరవాలని అంటున్న నగరవాసులు...**

**అప్పుచేసి పప్పు కూడు తినవద్దు : కార్పొరేటర్ దుర్గా ప్రసాద్**

# రైతు భరోసా.. ఇంకెప్పుడు?

**వానాకాలం పంటల సాగు షురూ ..**

**పెట్టుబడి సాయం అందక రైతుల ఇబ్బందులు....**

**వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న పేద, మధ్యతరగతి రైతులు**

**గత ఏడాది కంటే పెరిగిన విత్తనాల, ఎరువుల ధరలు**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలో వానకాలం పంటలు సాగు ప్రారంభమైంది.. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే అక్కడక్కడ కురుస్తున్న వర్షాలతో రైతులు హుషారుగా పంటల సాగును ప్రారంభించే పనిలో నిమగ్నమయ్యారు. దుక్కులు దున్ని విత్తనాలను నాటేందుకు సమయత్వం అవుతున్నారు. రైతులంతా విత్తనాలు ,ఎరువులు కొనుగోళ్లలో నిమగ్నం అయ్యారు. అయితే రైతుల దగ్గర డబ్బులు లేక రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. రైతు భరోసా నిధులు విడుదల విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు.

తప్పని పరిస్థితుల్లో కొంతమంది పేద, మధ్యతరగతిరైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు . ప్రభుత్వం ప్రతి ఏడాది సీజన్కు ముందు అందించి పెట్టుబడి సాయం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.




2వ పేజీలో...

# నక్ష సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18:** అత్యంత ప్రతిష్ఠాత్మకంగారాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన భూముల రీసర్వే, పట్టణ భూముల హద్దుల గుర్తింపు (నక్ష) కార్యక్రమంలో భాగంగా మణుగూరు మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఆర్.ఓ.ఆర్. (రికార్డ్ ఆఫ్ రైట్స్) నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వర్షాకాల సన్నద్ధతలో భాగంగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి మణుగూరులో వరద ప్రభావిత, ముంపు ప్రాంతాలను

**నిర్ణీత గడువులోగా ఆర్.ఓ.ఆర్ నమోదు పూర్తి చేయాలి**

**ముంపు, వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన**



2వ పేజీలో...

# అప్పుల ఊబిలో గూడెం కార్పొరేషన్...!?

## మొదటి పేజీ తరువాయి..

హితోపలుకుతున్నారు తాజాగా ఈనెల ఆరవ తేదీన జరిగిన కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో జర్మనీ బ్యాంకు నుండి 300 కోట్లు అప్పు తెచ్చి నగర అభివృద్ధికి బాటలు వేయాలని ఆలోచించడం తెచ్చిన అప్పుకు 13 శాతం వడ్డీతో ఏడాదికి 39 కోట్లు ఎలా చెల్లిస్తారు అంటూ ప్రశ్నిస్తున్నారు గతంలో తెచ్చిన బకాయిలను తీర్చడానికి ఆదాయబనులు లేక మొండిబకాయలుగా మారాయని ఇక కొత్తగా అప్పు తీసుకొస్తే పరిస్థితి ఇంకేంటని ఆందోళన చెందుతున్నారు. విదేశీ బ్యాంకుల తాకట్టులో ఖిగూడెంఖి..? చాలావరకు ఏదైనా బ్యాంకులు అప్పు ఇవ్వాలంటే ఖచ్చితంగా ఏదో ఒక ఆదాయ వనరులు చూపించక తప్పదు. తాము ఖచ్చితంగా తీసుకున్న రుణాన్ని తీరుస్తామని హామీ ఇచ్చిన తర్వాతనే అప్పు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు వస్తాయి అలాంటిది సరైన ఆదాయం లేకపోయినా జర్మనీ బ్యాంకు నుండి 300 కోట్లు తీసుకొస్తున్నారంటే ఇక ఆ అప్పు చెల్లించకపోతే కొత్తగూడెం నగరం తాకట్టులో ఉందనే లెక్క అని పలువురు వాపుతున్నారు గూడెంలో తాకట్టుపెట్టి పైసలు తీసుకొచ్చి ఎవరి స్వలాభం కోసం ఇదంతా చేస్తున్నారో అర్థం కావడం లేదని ఎవరి ప్రయోజనం కోసం ఎజెండా తయారు చేశారని తాము ఇదంతా ఆలోచించే లోపు మంది బలంతో ఎలా ఆమోదించుకున్నారని పలువురు కార్పొరేటర్లు నిలదీస్తున్నారు అయితే ఇదంతా జరుగుతున్న సంబంధిత కార్పొరేటర్లు ఎందుకు నోరు మెదపడం లేదని ఇకనైనా కళ్ళు తెరిచి తమ చుట్టుపక్కల ఏం జరుగుతుందో గ్రహించాలని నగరవాసులు హితవు పలుకుతున్నారు. అప్పుచేసి పప్పు కూడు తినవద్దు : కార్పొరేటర్ కంభంపాటి దుర్గా ప్రసాద్ జర్మనీ బ్యాంకు నుండి 300 కోట్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి 300 కోట్ల గ్రాంట్ కు సంబంధించి ఎజెండా ప్రవేశపెట్టారు. ఈ 300 కోట్ల అప్పు విషయాన్ని తాను వ్యతిరేకించాను. కిన్నెరసానికి సంబంధించి 230 కోట్లు బకాయిలు అలానే ఉన్నాయి. ఇంకా కొత్తగా అప్పు తీసుకొస్తారంటే ఆ అప్పును ఎలా చెల్లిస్తారు. టిఎండి నుంచి తెచ్చిన 44 కోట్లకు ఏడాదికయ్యే వడ్డీ కూడా చెల్లిస్తలేరు. జర్మనీ బ్యాంక్ నుంచి తీసుకొచ్చి అప్పుకు సంవత్సరానికి 39 కోట్లు వడ్డీ చెల్లించడం సాధ్యమయ్యేనా. డబ్బుల రూపంలో కాకుండా గ్రాండ్ల రూపంలో తీసుకొస్తే ఎలాంటి అప్పులు ఉండవు. లైబ్రరీ గ్రాండ్ ఆర్టీసీ కార్పొరేషన్ మున్సిపల్ గ్రాండ్లకు సంబంధించి నిధులు తీసుకొస్తే అభివృద్ధి అదే జరుగుతుంది కొత్తగా అప్పు తెచ్చి పప్పుకూడు తినాల్సిన అవసరం ఉండదు. మంది మార్బలం ఉన్నారని ఎజెండాను ఇష్టం వచ్చినట్లు ప్రవేశపెడితే ఊరుకునేది లేదు నియమ నిబంధనలు ప్రకారం ప్రవేశపెట్టి ఆమోదించాలి. తొందరపాటు నిర్ణయం ప్రజలపై మరింత భారం పడే ప్రమాదం ఉంది. వెంటనే ఈ నిర్ణయాన్ని విరమిచ్చుకోవాలి. మున్సిపల్ చట్టం పై అవగాహన లేకపోతే తెలుసుకోండి అంతేకానీ సుప్రయోజనం కోసం ఇలాంటి నిర్ణయాలు పెనుముప్పుగా మారే ప్రమాదం ఉంది. అందరి ఆమోదం మేరకే.. : కమిషనర్ రామడుగు విజయానంద్ ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ ఆమోదంతోనే ఎజెండాను ప్రవేశపెట్టాం. అంతే కానీ ఎలాంటి సొంత నిర్ణయాలు తీసుకోము. నిబంధనల ప్రకారమే ముందడుగు వేస్తాం.

# రైతు భరోసా ఇంకెప్పుడు?

## మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులతో రైతులు విత్తనాలను ఎరువులను కొనుగోలు చేసి పంటలను సాగు చేయడం పరిపాటిగా మారింది అయితే ఈ ఏడాది సీజన్ ప్రారంభమైనప్పటికీ కూడా ప్రభుత్వం నుండి రైతు భరోసా నిధులు ఇంతవరకు విడుదల కాలేదు. అవి ఎప్పుడు వస్తాయో కూడా తెలియని అయోమయంలో రైతు ఉన్నాడు. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్ష పార్టీలు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకవైపు గత ఏడాది కంటే ఈ ఏడాది విత్తనాల ఎరువులు ధరలు పెద్ద ఎత్తున పెరిగాయి. దీనివలన రైతులు పెట్టుబడి మరింత పెరిగే అవకాశం ఉంది. గత సీజన్లో ప్రభుత్వానికి వారి మొక్కజొన్న విక్రయించిన ప్పటికీ ఆ డబ్బులు రైతుల ఖాతాలో జమ కాలేదు. కొంతమందికే డబ్బులు వచ్చాయి కానీ పూర్తిస్థాయిలో జమ కాకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఆ డబ్బులైన సకాలంలో ప్రభుత్వం తమ ఖాతాల్లో జమ చేస్తే ఖరీఫ్ సీజన్లో పెట్టుబడి సహాయంగా ఉండేదని రైతుల ఆవేదన చెందుతున్నారు.

**విత్తనాల కొనుగోలులో ఇబ్బందులు ....**

జిల్లాలో పత్తి, మిర్చి ,వరి పంటలతో పాటు పెసర, మినుము, కంది ఇతర పంటలను రైతులు పండిస్తారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 7 లక్షల 33 వేల 264 ఎకరాలలో వివిధ పంటలను పండిస్తారు. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులంతా దుక్కులు దున్ని సిద్ధం చేసుకుంటున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో వర్షాలు కురిస్తే పత్తి ,మిర్చి విత్తనాలు నాటడం ,వరి సాగు కోసం వడ్ల నారు పోయడం జరుగుతుంది ,ఇప్పటివరకు జిల్లాలో సగానికి పైగా రైతులు విత్తనాల ,ఎరువులను కొనుగోలు చేయలేదు, ప్రభుత్వం నుంచి అందే రైతు భరోసా నిధులు కోసం అందరూ ఎదురు చూస్తున్నారు .ప్రభుత్వం సహాయం అందగానే విత్తనాలు కొనుగోలు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటివరకు రైతు భరోసాపై ప్రభుత్వంపై ఎలాంటి ప్రకటన విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పుల కోసం వడ్డీ వ్యాపారులు ఆశ్రయిస్తున్నారు .యాసంగిలో ఆశించిన స్థాయిలో పంట దిగుబడులు రాక అప్పుల పాలైన రైతులు తిరిగి వానాకాలం పంటలకు అప్పులు చేయడం జరుగుతుంది. యాసంగిలో వరి ,మొక్కజొన్న పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ..విక్రయించినప్పటికీ ఇప్పటివరకు రైతులకు ఖాతాల్లో డబ్బులు పూర్తిస్థాయిలో జామ కాలేదు దీంతో రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురు చూడటం జరుగుతుంది.

**రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న 3, 58,753 మంది రైతులు**

ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం అందజేసే రైతు భరోసా కోసం 3 లక్షల 58వేల 753 మంది రైతులు ఎదురుచూస్తున్నారు. వీరికి గాను ప్రభుత్వం రూ. 440 కోట్ల 62 లక్షల రూపాయలను విడుదల చేయాల్సి ఉంది. వీరిలో ఖమ్మం అర్బన్ మండలంలో 12096 మంది రైతులకు, రఘునాథపాలెం మండలంలో 17, 152 మందికి , ఖమ్మం రూరల్ మండలంలో 19,423 మందికి, కూసుమంచి మండలంలో 20వేల 729 మందికి, నేలకొండపల్లి మండలంలో 20వేల 665 మందికి, తిరుమలాయపాలెం మండలంలో 21, 896 మందికి, బోనకల్ మండలంలో 17,949 మందికి, చింతకాని మండలంలో 18,348 మందికి, మధిర మండలంలో 19,832 మందికి, ఎర్రుపాలెం మండలంలో 17,267 మందికి, కల్లూరు మండలంలో 22 వేల 893 మందికి, పెనుబల్లి మండలంలో 15 వేల 390 మందికి ,సత్తుపల్లి మండలంలో 14900 మందికి, తల్లాడ మండలంలో 18,735 మందికి ,వేంసూరు మండలంలో 18,654 మందికి, ఏన్కూరు మండలంలో 9971 మందికి, కొనిజర్ల మండలంలో 19,168 మందికి ,సింగరేణి మండలంలో 15,053 మందికి, వైరా మండలంలో 14,194 మందికి రైతులకు రైతు భరోసా రావాల్సి ఉంది. అయితే ఈ సంఖ్య గత రబీ సీజన్ కి సంబంధించినది అయినప్పటికీ ఈ సంఖ్యకు ఇంచుమించు అదే మొత్తంలోని రైతులకు రైతు భరోసా అందే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.



# నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతిపై ప్రాజెక్టుల వారిగా సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో ఉన్న పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సమీక్ష సందర్భంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, మున్నేరు-పాలేరు లింక్ కాలువతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని పరిశీలించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ కోర్టు కేసులు సర్వే పనుల స్థితిగతులపై అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అవార్డుల జారీ, చెల్లింపుల ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమీషనర్ తెలిపారు. పెండింగ్ అంశాల పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించి క్రమం తప్పకుండా పురోగతిని సమీక్షించాలని కమిషనర్ అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలో పురోగతిలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించి 11 గ్రామాల్లో 193.15 ఎకరాల భూసేకరణ అవార్డ్ దశలో ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించి 14వ ప్యాకేజి క్రింద 650.22 ఎకరాల భూ సేకరణ లో 623.02 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసినట్లు కలెక్టర్ అన్నారు. 15వ ప్యాకేజీకి సంబంధించి 198.13 ఎకరాల భూసేకరణ కు గాను అవార్డ్ పాస్ చేసి, భూనిర్వాసితులకు పరిహారం చెల్లించామన్నారు. ప్యాకేజి16 కు సంబంధించి 820.12 ఎకరాలకు గాను అవార్డ్ పాస్ చేసినట్లు, 796.13 ఎకరాలకు పరిహారం చెల్లింపులు పూర్తి చేసి స్వాధీనం చేసుకున్నట్లు, మిగతా భూమికి పరిహారం ప్రభుత్వం నుండి రావాల్సి ఉన్నట్లు తెలిపారు. ప్యాకేజి 6, 2, 1 లకు సంబంధించి భూసేకరణ పురోగతిలో ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇరిగేషన్ సిఈ లు ఎం. వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నక్ష సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అంకిత్

## మొదటి పేజీ తరువాయి..

సందర్శించి అధికారులతో సమీక్షించారు.

మణుగూరు మున్సిపాలిటీలోని కొమ్ము గూడెంలో మున్సిపల్ సిబ్బంది నిర్వహిస్తున్న ఆర్.ఓ.ఆర్. నమోదును పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఎంట్రీకి పడుతున్న సమయం, సేకరిస్తున్న వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా భూముల వివరాలను అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అన్నారు. నక్ష పైలట్ ప్రాజెక్టు ద్వారా భూ రికార్డుల సమగ్రత పెరిగి, ప్రజలకు భూ సేవలు మరింత సులభంగా అందుతాయని పేర్కొన్నారు. సర్వే, నమోదు ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు.

వరద ముందస్తు చర్యలపై సమీక్ష

అనంతరం అన్నారం, కమలాపురం గ్రామాల్లోని కోడిపుంజుల వాగు బ్రిడ్జి పరిసర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. గోదావరి నీటిమట్టం పెరిగినప్పుడు ఎదురు నీరు (బ్యాక్ వాటర్) ప్రవహించడం వల్ల ఏర్పడే



ముంపు పరిస్థితులపై అధికారులతో చర్చించారు. వరదల సమయంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ప్రజల తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, ఇతర అత్యవసర సదుపాయాల కల్పనపై అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

మణుగూరు సింగరేణి పి కే ఓ సి ఓపెన్ కాస్ట్ గనుల నీటి వల్ల ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి గాంధీనగర్ ఓపెన్ కాస్ట్ నీటి విడుదల ప్రదేశం నుండి సుందరయ్య నగర్, కాళీమాత ఆలయ పరిసరాలు, వినాయక నగర్ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ పనితీరును పరిశీలించారు.

డ్రైనేజీల్లో పూడిక, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి, వర్షపు నీరు వేగంగా వెళ్లేలా కాలువలను సిద్ధం చేయాలన్నారు.

అధికారుల అప్రమత్తత అత్యవసరం

వాతావరణ హెచ్చరికలు, నీటిమట్టాల వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో పల్నాటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ మేస్త్రి షేక్ హబీబ్ మృత దేహం లభ్యం

**కల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త**

పుర పరిధి కప్పల బంధం వెళ్ళే రోడ్డు తేరు బావి గుడి ఎదురు గల వీధిలో నివాసం ఉంటున్న షేక్ హబీబ్ మృత దేహం ఆ వీధి ప్రక్కన గల సత్తేరు కుంటలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. తనకి భార్య, పిల్లలు ఉన్నారని వారు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. షేక్ హబీబ్ సుతార్ మేస్త్రి కల్లూరు సెట్టేరుగుంటలో మరణం పై మున్సిపాలిటీ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## పాత్రికేయుడితో పాటు 13 మందిపై కేసు

**మహిళ ఫిర్యాదుతో వన్‌టౌన్ పోలీసుల చర్య**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరానికి చెందిన ఎలక్ట్రాన్ మీడియా పాత్రికేయుడు సహా మొత్తం 13 మందిపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు రాము సుధా తన ఫిర్యాదులో.. నిందితులు తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, తనపై దాడికి పాల్పడ్డారని, చంపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అలాగే బెదిరింపులకు కూడా పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు భారతీయ న్యాయ సంహిత (తీవిళీ)లోని అనేక సెక్షన్ల కింద జూన్ 16న కేసు నమోదు చేశారు. ఈ కేసు వివరాలు గురువారం వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం ఘటనపై వన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసులో పేర్కొన్న ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, ఆధారాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## అన్నపురెడ్డిపల్లిలో భారీగా గంజాయి పట్టివేత

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఆదినారాయణ**

**గంజాయి విలువ సుమారు 44 లక్షలు 29 వేలు 5 వందలు రూపాయలు**

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 18,(ప్రభాతవార్త):**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో నిషేధిత మత్తుపదార్థమైన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో గంజాయి రవాణాపై ప్రత్యేకమైన నిఘా పెట్టిన పోలీసులు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపురం క్రాస్ రోడ్లో చేపట్టిన వాహన తనిఖీల్లో 88 కేజీల 590 గ్రాములు గంజాయిని. రవాణా చేస్తున్న నిందితులను



అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ ఆదినారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో కేరళ రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర ముఠా సభ్యులైన మహమ్మద్ రిషాద్ చెరియండి,శ్రీరాజ్ కుంజువీటిల్ లు కారులో గంజాయిని కేరళ రాష్ట్రానికి రవాణా చేస్తుండగా పట్టుకున్నారని తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 44 లక్షలు 29 వేలు 5 వందలు రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని. ఒక కారు,మొబైల్ ఫోన్లు సీజ్ చేసి. కేసు నమోదు చేశామన్నారు. విచారణలో ముఠాకు చెందిన మరో ముగ్గురు నిందితులు కోసం గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. ఎవరైనా గంజాయిని సేవిస్తున్నట్లుగాని. రవాణా చేస్తున్నట్లుగాని ప్రజలకు తెలిస్తే సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మత్తుపదార్థాల అక్రమ రవాణాపై జిల్లాలో ఉక్కుపాదం మోపుతున్నామని. డీఎస్పీ ఆదినారాయణ హెచ్చరించారు. గంజాయి పట్టివేతలో పాల్గొన్న పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ విజయ సింహా రెడ్డి, ఏఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రెక్కీ నిర్వహించి రూ. లక్ష కొట్టేశారు...!

**బంగారం తాకట్టు పెట్టి బ్యాంకు నుంచి డ్రా చేసిన రైతు**

**చాకచక్యంగా చోరీ చేసిన దుండగులు**

**నేలకొండపల్లి, జూన్ 18 ప్రభాతవార్త :**

బ్యాంకు వద్ద ఓ రైతు వ్యవసాయ సాగు పనుల నిమ్మిత్తం బంగారం తాకట్టు పెట్టి బ్యాంకు నుంచి నిధులు డ్రా చేస్తున్న సమయంలో కాచుకుని కూర్చున్న దుండగులు రెక్కీ నిర్వహించి చాకచక్యంగా లక్ష రూపాయలు కొట్టేశారు. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని



బైరవునిపల్లి గ్రామానికి చెందిన కాసాని తిరపయ్య వ్యవసాయం సాగు పెట్టుబడుల కోసం ఓ బ్యాంక్ లో బంగారం తాకట్టు పెట్టి రూ.1 లక్ష రుణం తీసుకున్నారు. వాటిని గురువారం విత్తనాలు కొనుగోలు చేసుకుని పోదామని రైతు బ్యాంకు నుంచి లక్ష డ్రా చేశాడు. అప్పటి వరకు కాచుకుని ఉన్న దుండుగులు రెక్కీ నిర్వహించారు. ఆయనను కనిపెట్టుకుని తిరుగుతున్నారు. బ్యాంకు నుంచి రైతు ఓ కిరాణం దుకాణం వద్దకు వెళ్లాడు. లక్ష నగదు ఉన్న సంచిని తన మోపెడ్ బైక్ కు తగిలించి వెళ్లాడు. అంతే వచ్చే సరికి ఇరువురు బైక్ వారిదే అన్నట్లుగా చాకచాక్యంగా లక్ష నగదును కొట్టేశారు. దుకాణం నుంచి వచ్చి చూసుకునే సరికి నగదు మాయం. దీంతో బాధిత రైతు బోరున విలపించాడు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా దుకాణం వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. ఇరువురు నగదు చోరీ చేసే దృశ్యాలు గుర్తించారు. దుండగుల కోసం స్థానిక పోలీసులు గాలిస్తున్నారు. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రూ. 40 లక్షల విలువైన గంజాయి పట్టుకున్న పోలీసులు

**మణుగూరు, ప్రభాత వార్త, జూన్ 18:**

భద్రాచలం నుండి మణుగూరు వైపు ఫార్చునర్ కారులో అక్రమంగా తరలిస్తున్న సుమారు 80 కేజీల గంజాయిని మణుగూరు పోలీసులు



గురువారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. తోగూడెం సమ్మక్క సారక్క గుడి వద్ద వాహన తనిఖీలు చేపట్టగా, రూ. 40 లక్షల విలువైన గంజాయితో పాటు కారును పట్టుకున్నట్లు మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన సురేంద్ర సింగ్, ధర్మేంద్ర కుమార్‌లను అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న కపిల్ దేవ్, సురేందర్‌లపై కేసు నమోదు చేశినట్లు తెలిపారు . ఈ సందర్భంగా సిబ్బందిని మణుగూరు డీఎస్పీ అభినందించారు. ఈ సమావేశం లో సీఐ నాగబాబు, ఎస్సై లు నగేష్, రవూఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## భూక్యా అమర్ సింగ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్

**కామేపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం లాల్యా తండా లో మృతి చెందిన భూక్య అమర్ సింగ్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోగురువారం రూ.5000 ఆర్థిక సహాయం గా అందజేశారు.వారి కుటుంబాన్ని అజ్మీర రాకేష్,మద్దులపల్లి సర్పంచ్ పడిగ నాగమణి,ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ మండల నాయకులు కాట్రాల రాంబాబు,సామ మోహన్ రెడ్డి,కాట్రాల కోటయ్య,కదారి సైదులు, మొర్రిమేకల నాగయ్య,గుగులోత్ రమేష్,బదావత్ శ్రీను,లింగస్వామి,జక్కుల రాంబాబు, ఇమ్మడి వెంకన్న,కదారి పరమేశ,భూక్యా వెంకటేశ్వర్లు,భూక్యా బిచ్చు,కనిగంటి గోపి,జానపాటి వీరన్న పరామర్శించారు.అమర్ సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.






## నలుగురికి 14రోజుల రిమాండ్

**దమ్మపేట రూరల్ జూన్ 18 ప్రభాతవార్త :**

వన్యప్రాణుల అక్రమ వేటకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను అటవీ శాఖ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. దమ్మపేట మండలం గండుగులపల్లి అటవీ ప్రాంతంలో అనుమానాస్పదంగా నాటు



తుపాకులతో సంచరిస్తుండగా అప్రమత్తమైన అటవీ సిబ్బంది నలుగురికి అదుపులోకి తీసుకుని నిందితుల వద్దనుండి ఒక నాటు తుపాకీ, ఐదు తూటాలు, రెండు మొబైల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు దమ్మపేట ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు తెలిపారు. నిందితులపై విచారణ అనంతరం వన్యప్రాణి సంరక్షణ చట్టం1972, ఆయుధాల చట్టం కింద కేసు నమోదు చేసి దమ్మపేట కోర్టుకు తరలించారు. నిందితులకు జడ్జి భవాని 14 రోజులు రిమాండ్ విధించారు. నిందితులను సత్తుపల్లి సబ్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా రేంజర్ శ్రీనివాసరావు అటవీ ప్రాంతంలో అక్రమ వేట, వృక్షాల నరికివేతను ఉపేక్షించేది లేదని అలా ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి..

**కూసుమంచి, జూన్ 18 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలకేంద్రానికి చెందిన అర్వపల్లి పరుశురాం (37) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై గురువారం మృతిచెందినట్లు కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు..గ్రామానికి చెందిన పరుశురాం హమాలీగా జీవనం గడుపుతున్నాడు. గురువారం ఉదయం ఇంటి ఆవరణలోని దుస్తులు ఆరబెట్టేందుకు ఏర్పాటు చేసిన తీగకు విద్యుత్ ప్రసారం అయి ప్రమాద వశాత్తు మృతిచెందాడు. విషయం తెలియగానే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని సోదరుడు అర్వపల్లి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. పరుశురాం అకాల మరణంతో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. అందరితో కలివిడిగా ఉండే పరుశురాం ఇకలేడనే విషయం జీర్ణించుకోలేక పోతున్నారు.



**టెండర్ ప్రకటన**

టెండర్ నెం: DHAN/ITC/01/2026-27ధాన్ ఫౌండేషన్, పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాల్లో చెరువుల పూడికతీత, ఫారం పాండ్స్ వంటిమట్టి పనుల (Earth works) కొరకు టెండర్లు కోరడమైనది. అనుభవం, అవసరమైన యంత్రాలు (Machinery) ఉన్న కాంట్రాక్టర్లు దరఖాస్తు చేసుకోవచ్చు.

**టెండర్ షెడ్యూల్..**

ప్రారంభ తేదీ: 20-06-2026..
చివరి తేదీ: 24-06-2026 (మధ్యాహ్నం 12:30 వరకు).. టెండర్ తెరిచే తేదీ: 26-06-2026(ఉదయం10:30 గంటలకు)


**ముఖ్య గమనిక:** మీ ధరల కొటేషన్లను కేవలం సీల్డ్ రిజిస్టర్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా మాత్రమే పంపాలి. (నిబంధనలు వర్తిస్తాయి). సంప్రదించాల్సిన వివరాలు: ఆఫీస్ చిరునామా: ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, ధాన్ ఫౌండేషన్, టీచర్స్ కాలనీ, పాల్వంచ 507115 **ఫోన్ : 9849967740**

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుండి బాబురావు, ఉప సర్పంచ్ మహంకాళి రామారావు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి విద్యాభ్యాసంలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు గుగులోతు దుర్గ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పేద వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**- భద్రాచలం ఎమ్మెల్యే సమక్షంలో 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక**



దుమ్ముగూడెం ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాలు పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామం లో సుమారు 50 కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పూజారి సూర్య చంద్రరావు మాజీ సర్పంచ్ శివరామకృష్ణ రైతు నాయకుడు వీరమాచనేని సునీల్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వీరమాచినేని సునీల్ తో పాటు వివిధ కుటుంబాల సభ్యులను కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఇందిరమ్మ ఇల్లు రైతు రుణమాఫీ ధాన్యానికి బోనస్ వృద్ధులు వితంతువులకు నూతన పెన్షన్లు మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ ను ప్రభుత్వం అందిస్తుందని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ అన్నె సత్యనారాయణ మూర్తిలంక శ్రీనివాసరావు పిలక వెంకట రమణారెడ్డి పలువురు సర్పంచులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న మెడికల్ షాపు యజమాని

**- రూ. 35 వేల నగదు బ్యాగును బాధితుడికి అప్పగించిన వైనం**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఎస్బిఐ) ముందు చెప్పుల వ్యాపారం చేసుకునే ఒక వ్యక్తి మర్చిపోయిన నగదు బ్యాగును, తిరిగి అప్పగించి మానవత్వం చాటుకున్నారు. బ్యాంకు ముందు చెప్పులు అమ్ముకునే వ్యక్తి, బుధవారం రాత్రి తన సరుకును సర్దుకుని ఇంటికి వెళ్లే క్రమంలో, పొరపాటున నగదు ఉన్న బ్యాగును అక్కడే వదిలేశారు. రాత్రి 9 గంటల సమయంలో తన షాపు మూసి ఇంటికి వెళ్తున్న హరిబాబు బ్యాగును గమనించి దానిని జాగ్రత్తగా తన షాపులో భద్రపరిచారు. అటువైపు, బ్యాగు గల్లంతయిందని గుర్తించిన చెప్పుల వ్యాపారి రాత్రి 12 గంటల తరువాత వచ్చి బ్యాగ్ లేక నిరాశతో వెనుదిరిగారు. కాగా గురువారం ఉదయం తన బాధను తోటి వ్యాపారులకు చెప్పుకుంటుండగా, విషయాన్ని తెలుసుకున్న హరిబాబు, సదరు వ్యక్తిని పిలిపించి, ఆ బ్యాగును వ్యాపారుల సమక్షంలో తిరిగి అప్పగించారు. ఆ బ్యాగులో తన పిల్లల స్కూలు ఫీజులు, పుస్తకాల కోసం దాచుకున్న సుమారు రూ.35 వేలు యధాతథంగా ఉండటంతో సదరు వ్యాపారి హరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరూ చూడని సమయంలో, ఆ నగదును తన సొంతం చేసుకోవాలనే ఆలోచన ఏమాత్రం లేకుండా, బ్యాగ్ యజమానిని వెతికి మరీ అందించిన హరిబాబు నిజాయితీని స్థానిక వ్యాపారులందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్ పాల్గొని, హరిబాబును ప్రత్యేకంగా అభినందించారు.

## సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఆధార్ సేవల ప్రారంభం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం ఎంపీపీఎస్ పాఠశాలలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఆధార్ సేవలను దుమ్ముగూడెం ఎంఈఓ సున్నం సమ్మయ్య గురువారం ప్రారంభించారుఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు ఆధార్ నమోదు బయోమెట్రిక్ నవీకరణ మొబైల్ నంబర్ నమోదు చిరునామా మార్పు తదితర ఆధార్ సేవలు పాఠశాలలోనే అందుబాటులో ఉంటాయని తెలిపారు విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారుపాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా ఆధార్ సేవలు అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారుఆధార్ కేంద్ర నిర్వాహకుడు కె. రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకొని ఆధార్‌కు సంబంధించిన సమస్యలను సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు

## భద్రాద్రి రామయ్య అన్నదానానికి లక్ష విరాళం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి నిత్య అన్నదాన నిధికి హైదరాబాద్‌కు చెందిన భక్తురాలు పులుగుర్తి పద్మావతి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని కావూరి హిల్స్ (కావూరి రిడ్జ్) అపార్ట్‌మెంట్‌లో నివసించే పద్మావతి స్వామివారిపై ఉన్న భక్తిశ్రద్ధలతో ఈ విరాళాన్ని గురువారం దేవస్థానం పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు భక్తురాలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు గావించగా, అర్చక స్వాములు తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వచనాలు పలికారు.



## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**- సర్పంచ్ పీ.సురేందర్ సందేళ్ళ రామాపురం**

**- ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ**




**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని సందేళ్ళ రామాపురం గ్రామ సర్పంచ్ పీ. సురేందర్ పిలుపునిచ్చారు. గురువారం సందేళ్ళ రామాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మాన్‌సింగ్ మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం వల్ల బోధన, అభ్యాస ప్రక్రియ సక్రమంగా కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలను సమర్థవంతంగా వినియోగించుకొని మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శిరీషాబాయి, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి కృషి

- డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు
- రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తాం
- సిబ్బంది కొరత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం
- నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన వై. రాజశేఖర్ రెడ్డి



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సేవల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ రవిబాబు స్పష్టం చేశారు. గురువారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల లేమి, వైద్య పరికరాల అవసరం తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలన జరిపినట్లు డీసీహెచ్ఎస్ తెలిపారు. ఈ సమస్యలన్నింటినీ నివేదిక రూపంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రి సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

**- రోగుల ఇబ్బందులపై ప్రత్యేక దృష్టి**

వైద్యం కోసం వచ్చే రోగులు, వారితో పాటు వచ్చే బంధువులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కూడా తాము దృష్టి సారించామని, వారికి అవసరమైన కనీస వసతులు కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ రవిబాబు చెప్పారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, మరియు ఇతర ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని తెలంగాణకు ఊపిరితిత్తుల వంటిది: ఎమ్మెల్యే

**- వర్చువల్ విధానంలో వన మహోత్సవం ప్రారంభించిన సీఎం**

**- జిల్లాలో 55 లక్షల మొక్కల నాటడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ అంకిత్**





**కొత్తగూడెం, జూన్ 18 ప్రభాతవార్త:** రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన హరిత కార్యక్రమాలతో పాటు కిన్నెరసాని వన్యప్రాణి నిర్వహణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా కిన్నెరసాని వన్యప్రాణి నిర్వహణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షి ంచారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 45 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సఫారీ వాహనాలు, ట్రెక్కింగ్ సౌకర్యం, బటర్‌ఫ్లై పార్క్, జింకల పార్కులో ఫీడింగ్ షెడ్, సీసీ రోడ్డు తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాల్లో ముందంజలో ఉన్న జిల్లాగా గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని పేర్కొన్నారు. కిన్నెరసాని తెలంగాణకు ఊపిరితిత్తుల వంటిదని అన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పించడంతో పాటు కొత్తగా అటవీ భూముల ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కిన్నెరసానిని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కిన్నెరసానిలో తీగల వంతెన నిర్మాణం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని, అద్దాల మేడ, జూ పార్కు, బోటు షికారు, పర్యాటక హోటల్ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మణుగూరులోని వేడి నీటి గుంతల ప్రాంతం వరకు కిన్నెరసాని సఫారీ కారిడార్ ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా అతి త్వరలో కొత్తగూడెం పట్టణానికి రూ.500 కోట్ల వ్యయంతో రింగ్ రోడ్డు, అతి పెద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరుకు చర్యలు జరుగుతున్నాయని వెల్లడించారు. అటవీ సంపద పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, జిల్లాలో హరితాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో సుమారు 50 శాతం భూభాగం అటవీ ప్రాంతంగా ఉందని, జిల్లా ప్రజల జీవన విధానం అడవులతో ముడిపడి ఉందన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 55 లక్షల మొక్కలు నాటడమే లక్ష ్యంగా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు 42 శాఖలకు మొక్కల నాటే బాధ్యతలను కేటాయించామని చెప్పారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. గత 24 సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం రాత్రి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవడం ఆందోళనకర విషయమని, పర్యావరణ సమతుల్యత కోసం విస్తృత స్థాయిలో మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు మొక్కల సంరక్షణపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నాటిన మొక్కల్లో కనీసం 95 శాతం మొక్కలు వృక్షాలుగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం అని తెలిపారు. జిల్లాలో సుమారు ఎనిమిది లక్షల ఎకరాల అటవీ భూమి ఉన్నదని పేర్కొన్నారు. గతంలో కొంత మేర అటవీ భూమిని కోల్పోయినప్పటికీ ప్రస్తుతం అటవీ సంపద పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అభివృద్ధి, అటవీ సంరక్షణ, గిరిజనుల సంక్షేమం సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా కిన్నెరసానిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం సఫారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సర్పంచ్ వజ్జా రామకృష్ణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఎఫ్డిఓ లు బాబు, చారి, తాసిల్దార్ ధారా ప్రసాద్, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రకృతి ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో ఆశాదీపం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**- కాంగ్రెస్ నాయకుడు పర్స వెంకట్ కేటీఆర్**

**- అనుచిత వ్యాఖ్యలపై నాయకులు కార్యకర్తలు ఖండన**



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 18,(ప్రభాతవార్త):** భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు చేసిన అనుచిత వ్యాఖ్యలుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఖండన వ్యక్తం చేశారు. తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్స వెంకట్, కార్యకర్తలు తీవ్రంగా మండిపడ్డారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పర్సా వెంకట్ మాట్లాడుతూరాజకీయాల్లో విమర్శలు సహజమైనప్పటికీ దూషణలు.అసభ్య పదజాలాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. గత ప్రభుత్వం తెలంగాణను దోచుకుతిని. బంగారు తెలంగాణను అప్పులు తెలంగాణగా మార్చిందని దుయ్యబట్టారు. అసత్యపు ప్రచారాలతో రాజకీయ అధికారం కోసం బిఆర్ఎస్ చేస్తున్న కుటీల ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. నిలువ నీడలేని పేదల సొంతింటి కలను నెరవేరుస్తూ...గుడిసెలు లేని తెలంగాణనే లక్ష ్యంగా... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా... తెలంగాణ ప్రజల గుండెల్లో ఆశాదీపంగా నిలిచిన నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని వర్ణించారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, లక్ష్మారెడ్డి, వీరబోయిన నాగేశ్వరరావు,దుబ్బాకుల రాము, గఫార్,మందాస్ ఎల్లయ్య, రంగా, మాయర కృష్ణ, సవలం కృష్ణ, బాజీ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగతం చేసుకోవాలి

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్**



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** విద్యార్థినీ విద్యార్థులు తమ చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగతం చేసుకొని జీవితంలో వినియోగించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుబంధ మెంటల్ షిప్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం ఐదవ సెమిస్టర్ లో భాగంగా తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో మాస్టర్ ట్రేని శ్రద్ధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ లెర్నింగ్, పరిజ్ఞాన వినియోగంపై విద్యార్థినీ విద్యార్థులకు 18 ,19 తేదీలలో రెండు రోజులు పాటు శిక్షణ అందిస్తారని, ఈ శిక్షణ తరగతులకు డాక్టర్ బి వి రావు, డాక్టర్ శ్రీలత, రమేష్ లు నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ హవిలా , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశ్రమ, జీపీఎస్ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్స్‌తో సత్ఫలితాలు

**- విద్యార్థుల బేస్ లెవెల్ విద్యాభ్యాసంలో గుణాత్మక మార్పు**

**- ఈ ఏడాది 1 నుండి 9వ తరగతి వరకు ప్రత్యేక వర్క్ బుక్స్ రూపకల్పన**

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం కోసం కనీస సామర్థ్యాలను విద్యార్థుల్లో మెరుగు పరిచి, పిల్లల బేస్ లెవెల్ పునాది గట్టిగా ఉండాలంటే నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉద్దీపకం వర్క్ బుక్ రూపొందించి అమలు చేయడం వలన విద్యార్థుల విద్యా నైపుణ్యాలు పెరిగి చాలావరకు సత్ఫలితాలు సాధించామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ ప్రాంగణంలోని పి ఎం ఆర్ సి భవనము లోని సమావేశ మందిరంలో ఎస్జిటి ఉపాధ్యాయులు ఏ హెచ్ ఎస్, ఏపీఎస్ ,జిపిఎస్ పాఠశాలలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి మరింత మెరుగు పరచడానికి ఉద్దీపకం వర్క్ బుక్ తయారు చేయడానికి ఉపాధ్యాయులు రూపొందిస్తున్న ప్రణాళికల పలు అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినందున విద్యార్థులకు కనీస సామర్థ్యాలు అర్థమయ్యే రీతిలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే సలహాలు సూచనలు తీసుకొని ఈ ఉద్దీపకం వర్క్ బుక్స్ రూపొందించడం వలన మూడు, నాలుగు, ఐదవ తరగతి పిల్లలకు గుణకాహారాలు, బాగాహారాలు, పిల్లల యొక్క విద్య పరంగా నైపుణ్యాలు కొంతవరకు పిల్లలు అర్థం చేసుకొని సొంతంగా చదవడం రాయడం మరియు వాటి సారాంశాలు విద్యార్థినీ విద్యార్థులు చాలావరకు అర్థం చేసుకోవడం వలన వారి యొక్క బేస్ లెవెల్ విద్యాభ్యాసం మెరుగుపడిందని, ఈ సంవత్సరం జిపిఎస్ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులకే కాకుండా ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు కూడా ప్రత్యేకంగా ఉద్దీపకం వర్క్ బుక్ రూపొందిస్తున్నామని, అందులో 01,02 తరగతులకు తెలుగు ఇంగ్లీష్ మరియు గణితం కలిపి రూపొందిస్తున్నామని, అలాగే గత సంవత్సరం మూడో తరగతికి మాత్రమే గణితం లోని అంశాలు అర్థం చేసుకునేలా రూపొందించామని కానీ ఈ సంవత్సరం గణితంతో పాటు ఇంగ్లీష్ వర్క్ బుక్ కూడా ప్రత్యేకంగా రూపొందిస్తున్నామని, అదేవిధంగా నాలుగు, ఐదు తరగతులకు గణితంతో పాటు ఇంగ్లీష్ వర్క్ బుక్ రూపొందించి, విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను పరీక్షి ంచడానికి కొత్తగా కొన్ని పదాలు చేర్చడం జరిగిందని అన్నారు. అదేవిధంగా 7,8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇప్పటినుండే కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన అంశాలు తెలుసుకునేలా బుక్ రూపొందించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గిరిజన సంక్షేమశాఖలో పనిచేయుచున్న ఎస్జిటి టీచర్ల ద్వారానే 60 రోజులపాటు నిశితంగా పరిశీలించి వర్క్ బుక్ రూపొందిస్తున్నామని అన్నారు. దీనిలోని అంశాలు చాలా సులభంగా విద్యార్థులు అవగాహన చేసుకునే విధంగా ప్రత్యేకంగా తయారు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శ్రీమతి చందన, ఏ సి ఎం ఓ రమేష్ ఏపీఎస్, జిపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం నూతన బ్రిడ్జి వద్ద ఘోర ప్రమాదం

**- యువకుడికి తీవ్ర గాయాలు**



**సారపాక,ప్రభాతవార్త:** భద్రాచలం వద్ద గోదావరి నదిపై నూతనంగా నిర్మించిన బ్రిడ్జి వద్ద శుక్రవారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇటీవల బ్రిడ్జి కొంత భాగం కృంగిపోవడంతో, దానికి మరమ్మతు పనులు చేపట్టేందుకు అధికారులు కొంతకాలంగా ఈ మార్గంలో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ఇందులో భాగంగానే సారపాక వైపు నుంచి వాహనాలు బ్రిడ్జిపైకి వెళ్లకుండా అధికారులు అక్కడ బారికేడ్లను (రక్షణ కవచాలను) ఏర్పాటు చేశారు. అయితే, మణుగూరు వైపు నుంచి ఒక యువకుడు పల్సర్ బైక్‌పై అతివేగంగా వస్తూ, అక్కడ నిర్దేశించిన ఆంక్షలను గమనించకుండా, తొలగించి ఉన్న బారికేడ్ల గుండా బ్రిడ్జిపైకి దూసుకెళ్లాడు. వంతెన పనుల నిమిత్తం ముగింపు దశలో అమర్చిన బలమైన ఫినిషింగ్ వైర్లు (తీగలు) అడ్డుగా ఉన్న విషయాన్ని సదరు యువకుడు అతివేగం వల్ల సకాలంలో గమనించలేకపోయాడు. దీంతో బైక్ నియంత్రణ కోల్పోయి నేరుగా ఆ ఫినిషింగ్ తీగల్లోకి దూసుకుపోవడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదాన్ని చూసిన స్థానికులు వెంటనే స్పందించి, గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందకుండా తృటిలో ప్రాణాపాయం తప్పినప్పటికీ యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## అంగన్వాడిలో “అమ్మమాట అంగనవాడి బాట”...

**- పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం**

**- మొదటి వెయ్యి రోజుల తల్లి బిడ్డల సంరక్షణ ధ్యేయం**

**- జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా**



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:**

“అమ్మ మాట అంగనవాడి బాట“ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించి లబ్ధిదారుల సంఖ్య పెరిగే విధంగా ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్ కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని జె.స్వర్ణలత లేనినా అన్నారు. పాల్వంచ ప్రాజెక్టు, లక్షీ ృదేవిపల్లి సెక్టార్, ఇంద్రానగర్ అంగన్వాడి కేంద్రంలో “అమ్మమాట అంగనవాడి బాట“ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయ్యే లబ్ధిదారులకు పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని, మొదటి 1000 రోజుల తల్లి బిడ్డల సంరక్షణ ధ్యేయంగా ప్రతి అంగనవాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య, ఆటపాటలతో కూడిన విద్యను అందించడం, అంగన్వాడి కేంద్రాలలో పెరటి తోట పెంపకం ద్వారా వచ్చే రాబడిని నమోదైన లబ్ధిదారులకు అందజేయాలని, జిల్లాలో ఏ ఒక్క అంగన్వాడి కేంద్రాలలో తీవ్ర పోషణ లోపం, అతి తీవ్ర పోషణ లోపంతో బాధపడే వారి సంఖ్య తగ్గించే వరకు అంగనవాడి టీచర్లు అహర్నిశలు కష్టపడాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా పిల్లల ఎత్తు బరువులు చూచి వారి ఆరోగ్య సంరక్షణ కోసమై వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వాములు కావాలని కోరారు. ఈ అమ్మ మాట అంగనవాడి బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని, స్థానిక సర్పంచ్ ద్వారా లక్షీ ృదేవిపల్లి సెక్టర్ లో అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం తో పాటు, నాణ్యతతో కూడిన యూనిఫాముల్లు, విద్యారంభం సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రాజెక్టు సిడిపిఓ లక్షీ ృప్రసన్న, శ్రీనగర్ పంచాయతీ సర్పంచ్ రాణి, లక్షీ ృదేవిపల్లి సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త సంపత్, మహిళా సాధికారిత జిల్లా కోఆర్డినేటర్ రూప సంతోషి, అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంత వాతావరణంలో టీజీ టెట్ పరీక్షలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 18 ప్రభాతవార్త:**

జిల్లాలో గురువారం నిర్వహించిన టీజీ టెట్ జూన్-2026 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. జిల్లా కేంద్రంలోని అనూ బోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరీక్షా కేంద్రంలో మొదటి సెషన్‌లో 145 మందికి గాను 130 మంది, రెండో సెషన్‌లో 135 మందికి గాను 101 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పరీక్షలు సజావుగా ప్రారంభమై విజయవంతంగా కొనసాగినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

## రూ.2.76 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన

**పాల్వంచ టౌన్, జూన్ 18, ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ. 2.76 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఇందులో రూ. 2.30 కోట్లతో చేపట్టనున్న రాతిచెరువు ఆధునికీకరణ పనులు, రూ. 76 లక్షలతో నిర్మించనున్న రెండు నూతన రహదారుల పనులు ఉన్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాతిచెరువు ఆధునికీకరణ పూర్తయిన అనంతరం చెరువు పరిసర ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అన్నారు. చెరువు సుందరీకరణ, వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పాల్వంచను అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దడమే తమ లక్ష ్యమని పేర్కొన్న ఆయన, నియోజకవర్గంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు. పనులు పూర్తయిన వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. భవిష్యత్తులో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, ప్రతి గ్రామం, బస్తీకి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కే. సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, తహసీల్దార్ దారా ప్రసాద్, ఇన్‌చార్జి కమిషనర్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రత్యేక కృషి

**- ప్రజా ప్రభుత్వంలో అందరికీ న్యాయం**

**- కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్గా లాల్ సింగ్ నాయక్**

**- రెండేళ్ల కాల పరిమితితో నూతన కమిటీ ఏర్పాటు**

**- విలేకరుల సమావేశంలో నూతన చైర్మన్ లాల్ సింగ్ నాయక్**



**లక్ష్మీదేవిపల్లి జూన్ 18 ప్రభాతవార్త:**

కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని నూతన కమిటీ చైర్మన్ లాల్ సింగ్ నాయక్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీని మూడవసారి పునర్నిర్మిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ సహకార శాఖ విడుదల చేసిన జీవో 339 ప్రకారం నూతన కమిటీ కాలపరిమితి రెండేళ్లుగా నిర్ణయిస్తూ చైర్మన్ పదవిని ఎస్టీ జనరల్ కి కేటాయించారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ హైదరాబాద్ పంపిన పానెలను పరిశీలించి ఏపీసి అండ్ ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్ పేరుతో ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా బానోత్ లాల్ సింగ్ నాయక్, వైస్ చైర్మన్గా భూక్య జనార్ధన్ తో కలిపి మొత్తం 18 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన చైర్మన్ లాల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని, రైతులకు వ్యవసాయ కమిటీ ద్వారా కల్పించాల్సిన సదుపాయాలు అదేవిధంగా వ్యవసాయ కమిటీని పూర్తి ప్రక్షాళన చేస్తారని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు. బానోత్ లాల్ సింగ్ (ఛైర్పర్సన్), భూక్యా జనార్ధన్ (వైస్ ఛైర్మన్), సభ్యులు గా అజ్మీరా అమ్రు, జోగ రామయ్య, మాలోత్ అశోక్ బాబు, బానోత్ రవి, తేజావత్ శివ, ఉకే నాగేశ్వరరావు, తేజావత్ రవికుమార్, వాడే లక్షి ్మ, ఇస్లావత్ హరిలాల్, సాపావత్ రవి, ఖంబంపాటి రమేష్, సత్యనారాయణ ధారక్, ఎక్స్ అఫీషియో సభ్యులుగా పీఏసీఎస్ ఛైర్మన్/ఇన్‌ఛార్జ్, కొత్తగూడెం, జిల్లా మార్కెటింగ్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, కొత్తగూడెం, ఛైర్పర్సన్, సంజయ్‌నగర్ గ్రామపంచాయతీ ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నావంతు కృషి చేస్తా

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- ఇండ్ల స్థలాలపై పలుమార్లు సీఎంకు విన్నవించా**

**- పండుగ వాతావరణంలో కొత్తగూడెం ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం**




**కొత్తగూడెం, జూన్ 18 ప్రభాతవార్త:**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతుగా కృషి చేస్తున్నానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన కొత్తగూడెం ప్రెస్ క్లబ్ను కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్తో కలిసి ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులు సమాజాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించే విషయమై ఇప్పటికే పలుమార్లు సీఎంతోనూ మాట్లాడనని అన్నారు. జర్నలిస్టుల కోసం కొత్తగూడెంలో పది ఎకరాల స్థలాన్ని ఇతరత్రా వాటికి కేటాయించకుండా కాపాడుతున్నానన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ... జర్నలిస్టులకు తాను ఎప్పుడు అండగా ఉంటానన్నారు. నగరంలో సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె. సాబీర్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా హామీలతోనే కాలం వెళ్లబుచ్చిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇండ్ల స్థలాల విషయంలో జాప్యం చేస్తుండడం బాధాకారమన్నారు. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో వెలుగు స్టాఫ్ రిపోర్టర్ కీలక భూమిక పోషించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, సీనియర్ రిపోర్టర్లు పోతు రాజేందర్, లోగాని శ్రీనివాస్, కల్లోజీ శ్రీనివాస్ ఇమంది ఉదయ్ కుమార్ , జునుమల రమేష్, యెర్రా ఈశ్వర్, మోటమర్రి రామకృష్ణ, వాహబ్ ,శంకర్, లక్ష ్మణ్, అఫ్జల్, కృష్ణ గోవింద్, కాగితపు వెంకటేశ్వర్లు, నర్సింహ్మా, పండుగ రేశ్వంత్, రవి, రాజేశ్, కుమార్, నాగాచారి, భాస్కర్, సురేష్, పూర్ణ, పాపారావు, రాజేష్, కృష్ణారావు, సుధాకర్, శ్రీనివాస్, షఫి, ప్రతాప్ , వీరు, శాంసన్, క్రాంతి కుమార్, దశరథ్ ,రాము, శేఖర్, ఉమాకాంత్, ప్రసాద్, నరసింహ, కృష్ణంరాజు, రామకృష్ణ , కృష్ణారావు , పూర్ణ, సురేష్, మురళి, కో టం శీను, నాగరాజు, ఆసిఫ్, జంపన్న , రాజువ, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి అక్బర్ సస్పెండ్

**కొత్తగూడెం జూన్ 18 ప్రభాతవార్త :** కొత్తగూడెం నియోజకవర్గ పార్టీ సమావేశంలో బుధవారం జరిగిన ఘటనకు ప్రధాన కారకుడైన ఎండి అక్బర్ అలియాస్ గాంధీ ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ప్రకటించారు. ఘటనకు బాధ్యుడైన అక్బర్ కొత్తగూడెం నియోజకవర్గంలోని 72వ (సిల్ క్యాంపస్) బూత్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నాడని పార్టీ గుర్తించింది. జరిగిన సంఘటనను పార్టీ హై కమాండ్ సీరియస్ గా తీసుకుని.. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు అక్బర్ పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగిందన్నారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, ప్రతిష్టను దెబ్బతీసే చర్యలకు పాల్పడే వారు ఎంత స్థాయిలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఉపేక్షి ంచబోదని తక్కెళ్లపల్లి రవీందర్ రావు స్పష్టం చేశారు. అయితే పార్టీలో ఎలాంటి సభ్యత్వం లేని అక్బర్ ను ఎలా పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## రైతుల కోసం ఏర్పాటుచేసిన బోరును ప్రారంభించిన మధిర సిఐ

**బోనకల్, ప్రభాతవార్త:**

పొలాల్లో పనిచేసుకునే రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తాగునీటి బోరును మధిర సీఐ మధు ప్రారంభించారు కొత్తగా నిర్మించిన అల్లపాడు నారాయణపురం కలకోట గ్రామాల కు సంబంధించిన రోడ్డు కూడలిలో ఆడపదు గ్రామానికి చెందిన బెజవాడ నాగరాజు ఆయన తల్లిదండ్రులు బెజవాడ వెంకటేశ్వర్లు అక్కమ్మల జ్ఞాపకార్థం బోరు నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించగా సామాజిక కార్యకర్త టిడిపి నాయకుడు మరియు బరకయ్య ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు చేశారు బోరు ప్రారంభించిన అనంతరం మధిర సీఐ మధు మాట్లాడుతూ రైతులు రైతు కూలీలు ఈ పరిసర ప్రాంతాల శ్రమజీవుల కోసం దాహార్తిని తీర్చే తాగునీటి బోరు ఏర్పాటు చేయడం పట్ల నాగరాజు బరకయాలను ఆయన అభినందించారు




యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు పాత్ర పోషించి సమాజానికి మేలు చేయాలని అన్నారు గ్రామ సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపట్టాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బెజవాడ నాగరాజు మరియు బోనకల్ ఎస్సై మాచినేని రవి కాంగ్రెస్ నాయకులు బుంగ రాములు కందుల పాపారావు వార్డు మెంబర్ రోశయ్య పరిసరాల రైతులు పాల్గొన్నారు.

## అమలు కాని సిఎం డిప్యూటీ సీఎం హామీలు

**- పిఆర్సి పెండింగ్ డిఎలు, బిల్లులు విడుదల చేయాలి**

**- పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు**

**మధిర జూన్ 18 ప్రభాతవార్త:**

పిఆర్సి పెండింగ్ డి ఏ లు పెన్షనర్స్ బకాయిలు పెండింగ్ బిల్లులు విడుదలపై ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని కానీ ఇప్పటికీ ఆ దిశగా చర్యలు ఏమి చేపట్టకపోవడం శోచనీయమని ఉపాధ్యాయ సంఘం పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు అన్నారు. మధిర మండల శాఖ ఆధ్వర్యంలో మండలం లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా మల్లారం,రొంపి మల్ల వంగవీడు, సిరిపురం మర్లపాడు మాటూరు నిదానపురం, టౌన్ లోని పాఠశాలలలో ప్రచారాన్ని నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రంగారావు మాట్లాడుతూ పిఆర్సి పెండింగ్ డి ఏ లు పెన్షనర్స్ బకాయిలు పెండింగ్ బిల్లులు విడుదలపై ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని కానీ ఇప్పటికీ ఆ దిశగా చర్యలు ఏమి చేపట్టలేదన్నారు. ప్రభుత్వం పి ఆర్ సి ని తక్షణమే విడుదల



చేయాలని, సిపిఎస్ రద్దు పై ప్రభుత్వం మాట నిలుపుకోవాలని కోరారు.పెండింగ్ డి ఎ లు,పెన్షనర్స్ బకాయిలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని లేకుంటే త్వరలోనే ఉద్యమ కార్యాచరణ చేపడతామని అన్నారు. హెల్త్ కార్డు మార్గదర్శకాలను త్వరగా విడుదల చేయాలని రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ఉపయోగపడేలా హెల్త్ కార్డ్స్ ఉండాలని పేర్కొన్నారు.కార్యక్రమంలోమండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి పోలే సుధాకర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ నాతో పాటు మండల బాధ్యులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ కార్యదర్శిగా పూర్తి బాధ్యతలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 18 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో కార్యదర్శిగా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించుటకు గాను ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు గ్రంథాలయ కార్యదర్శి, గ్రంథాలయ ఉద్యోగులు అందరూ కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎస్ లలిత కుమారి గ్రాడ్ 2, ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ సిహెచ్ శ్రీనివాస్, కే రవికుమార్, ఆర్ నాగన్న, జి మణి మృదుల, ,మధుబాబు , జానీ వాణి రుక్మిణి గీత శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఏరియా వర్క్ షాప్‌లో ఉన్న సమస్యలపై వర్క్ షాప్ వినతి

**రుద్రంపూర్, జూన్ 18 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో ఉన్న సమస్యలపై కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఫిట్ కమిటీ, నాయకులతో కలిసి వర్క్ షాప్ హెచ్.ఓ.డి,జే క్రిస్టఫర్ కు పలు సమస్యలపై మెమరాండం ఇవ్వడం జరిగింది. వాటిలో ముఖ్యంగా వర్క్ షాప్ నందు టెక్నీషియన్స్ రిటైర్మెంట్, అవుచున్నారు, వారి స్థానాల్లో ఎలక్ట్రీషన్స్ మరియు ఫిట్టర్స్ లను త్వరగా భర్తీ చేయాలి,వర్క్ షాప్ లో కొత్తగూడెం ఏరియా, సత్తుపల్లి ఏరియా ల వర్క్స్ చేయడం జరుగుతుందని, వర్క్స్ ఎక్కువగా ఉన్నాయి,ప్లేడే లు తక్కువగా ఉండడం వల్ల ఒక్కొక్కరికి ప్లే డే మూడు నెలలకి ఒకసారి వస్తుంది, కావున ప్లే డే లను పెంచగలరు, వర్క్ షాప్ స్టోర్స్ నందు క్లర్క్, స్టోర్ మెటీరియల్ ఇష్యూ చేయడానికి జనరల్ అసిస్టెంట్ ను ఏర్పాటు చేయాలి, వర్క్ షాప్ నందు టి, టిఫిన్, ఉద్యోగులకు సంబంధించిన క్యాంటీన్ హాల్ను త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి సంస్థ ఇచ్చే ఉత్తమ ఉద్యోగి అవార్డును వర్క్ షాప్ ఉద్యోగులకు కూడా ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా చూడాలి,వర్క్ షాప్



నందు పంపు సెక్షన్, మిషన్ షాప్ సెక్షన్, ఇండోర్ సెక్షన్, ఫ్యాబ్రికేషన్ సెక్షన్లకు ఈవోటీ నీ త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. కారుణ్య నియమాకాల్లో పెండింగ్లో ఉన్న 355 ఉద్యోగుల పిల్లలకు నియామక పత్రాలు ఇప్పియడంలో విశేష కృషి చేసిన ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల చైర్మన్ జనక్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఇంజనీర్స్ టీ.అనిల్,ఏ ఉపేందర్ బాబు, ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా, బ్రాంచ్ కార్యదర్శి మెంగాని అశోక్, సూపర్వైజర్స్ బి. వెంకట్ రామ్, రమేష్ బాబు భాను చందర్, ఎస్డి యా కుబుద్దీన్, నాయకులు చందులాల్, తిరుపతి, సముద్రాల శ్రీనివాస్, గౌస్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహం ప్రారంభించిన ఎడవల్లి కృష్ణ...

**- ఘనంగా స్వాగతం పలికిన లావుడ్య నరేష్**

**లక్ష్మీ మ్మదేవిపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీ మ్మదేవిపల్లి మండలం గడ్డిగుట్ట లో లావుడ్య నరేష్ నూతనంగా ఇల్లు నిర్మించి గురువారం ఎడవల్లి కృష్ణ తో రిబ్బన్ కట్ చేయించి ప్రారంభించడం జరిగింది. ముందుగా ఎడవల్లి కి ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్చం అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల వెంగళరావు, ఏబీ చారి, మలోత్ లక్ష్మణ్, కట్ట సోమయ్య, వెలిశాల రమేష్, బోడా చందర్, రమేష్, ధారావత్ శక్రూ, రామ్ పాల్, మల్సూర్, మహిళలు



తదితరులు పాల్గొన్నారు.




## అనుమతి లేని చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కొరడా

**- చట్ట పరిధిలోనే ఫ్రెండ్లీ పోలీస్ అమలు**

**- అన్ని వర్గాల ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ**

**- మధిర రూరల్ ఎస్సై విశ్వతేజ**

**మధిర జూన్ 18 ప్రభాతవార్త :**




చట్ట పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ఫ్రెండ్లీ పోలీసింగ్ ను అమలు చేస్తామని మధిర రూరల్ ఎస్సై అమర్లపూడి విశ్వతేజ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయడంతో పాటు రాత్రి వేళల్లో పటిష్టమైన పెట్రోలింగ్ ను నిర్వహించి నేరాల నియంత్రణకు కృషి చేస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అనుమతి లేని జూదం పేకాట అక్రమ ఇసుక మట్టి రవాణా గంజాయి మత్తు పదార్థాల అమ్మకాలు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతపై తీవ్ర ప్రభావం చూపుతూ ఉన్న గంజాయి పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి యువతలో మార్పులకు సర్కిల్ సిఐడి మధు నేతృత్వంలో గ్రామ గ్రామాన యూత్ క్లబ్ లను ఏర్పాటుచేసి చట్టంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం పై దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలతో సంబంధాలతో పాటు నేరసంబంధ అంశాలపై సహాయ సహకారాలతో శాంతిభద్రతల నియంత్రణకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు తమ దృష్టికి వచ్చిన అనుమానితుల సంచారం అక్రమ ఇంకా మట్టి రవాణా జూదం పేకాట గంజాయి ఇతర చట్ట వ్యతిరేక అంశాలు నేర సంబంధ అంశాలకు సంబంధించి తెలిసిన సమాచారాన్ని తమకు అందించి నేరాల నియంత్రణలో తమకు తోడ్పాటునందించాలని ఎస్సై విశ్వతేజ కోరారు.

## కాల్వల పూడిక తొలగింపు పనులపై రైతుల ఆవేదన

**- వ్యవసాయ పొలాలకు వెళ్లే దారులు మూసుకుపోయాయని ఆరోపణ**

**పాల్వంచ టౌన్,జూన్ 18,ప్రభాతవార్త:**



కిన్నెరసాని పరిసర ప్రాంతాలకు సాగునీరు అందించే ఎడమ కాలువలలో ఇరిగేషన్ ఏఈ ఆధ్వర్యంలో ఇటీవల పూడిక తొలగింపు పనులు చేపట్టారు. కాల్వల్లో పేరుకుపోయిన పూడికను తొలగించడం హర్షించదగ్గ చర్యేనని రైతులు పేర్కొన్నారు.అయితే,కాల్వల నుంచి తీసిన పూడికను రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఉపయోగించే రాకపోకల దారులపై వేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పూడిక కారణంగా దారులు మూసుకుపోయి,పొలాలకు వెళ్లడం కష్టతరంగా మారిందని తెలిపారు.వ్యవసాయ పనుల కోసం రోజూ వినియోగించే మార్గాలు దెబ్బతినడంతో రైతులు, కూలీలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.కాల్వల పూడిక తొలగింపు పనులు అవసరమే అయినప్పటికీ,రైతుల రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, పూడికను దారుల నుంచి తొలగించి రైతులు తమ పొలాలకు సులభంగా వెళ్లే విధంగా మార్గాలను పునరుద్ధరించాలని రైతులు విజ్ఞప్తి చేశారు.రైతుల సమస్యను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అక్రమ మట్టి తోలకాలలో ఎవరి వాటా ఎంత..

**- పగలు రాత్రి అని తేడా లేకుండా జోరుగా వ్యాపారం..**

**- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం..**

**సుజాతనగర్ జూన్ 18 ప్రభాతవార్త:**



భద్రాద్రి జిల్లాలోని సుజాతనగర్ మండలంలో అక్రమ మట్టి మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ, అనుమతులు లేకున్నా యథేచ్ఛగా గుట్టలు, చెరువు శిఖం భూములను తవ్వేస్తూ వందలాది టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం వెనుక అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు, పర్యవేక్షి ంచాల్సిన అధికారులు ఉన్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..పగలు రాత్రి తేడా లేకుండా జోరుగా వ్యాపారం..సుజాతనగర్ మండల పరిధిలో గత కొంతకాలంగా మట్టి దందా పతాక స్థాయికి చేరింది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిరంతరాయంగా జెసిబిలు, పొక్లెయిన్లతో భూములను గుల్ల చేస్తున్నారు. వందలాది టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.భారీ వాహనాల రాకపోకలతో స్థానిక రహదారులు ధ్వంసమవడమే కాకుండా, విపరీతమైన దుమ్ము ధూళితో రోడ్డు పక్కన ఉన్న ఇళ్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. రాత్రి వేళల్లో సైతం పెద్ద శబ్దాలతో తవ్వకాలు జరపడంతో స్థానికులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు.

**- అక్రమ మట్టి తోలకాలలో ఎవరి వాటా ఎంత..?**

ఈ దందా ఇంత బహిరంగంగా సాగుతుండటం వెనుక భారీ స్థాయిలోనే చేతులు మారుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. క్షేత్రస్థాయిలో వినపడుతున్న కథనాల ప్రకారం.. తవ్విన ప్రతి ట్రిప్పు మట్టికి ఒక లెక్క ప్రకారం వాటాలు అందుతున్నాయి.

**- రాజకీయ నాయకుల అండదండలు**

స్థానిక ప్రజాప్రతినిధులు, కొందరు అధికార పార్టీ లీడర్ల ఆశీస్సులు ఈ మాఫియాకు పూర్తిగా ఉన్నాయి. వీరికి నెలకు లేదా ట్రిప్పుల వారీగా "రక్షణ నిధి" పేరిట పెద్ద మొత్తంలో వాటా అందుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**- కలెక్షన్ ఏజెంట్లు:**

అధికారులను, స్థానిక లీడర్లను మేనేజ్ చేయడానికి ప్రత్యేకంగా కొంతమంది మధ్యవర్తులు రంగంలోకి దిగి, వసూళ్లు చేసి వాటాలను పంపిణీ చేస్తున్నారు.మండలంలో ఎక్కడ తవ్వకాలు జరగాలన్నా ముందే వాటాల పంచాయితీ తెగుతుంది. ఎవరి వాటా ఎంత అనేది ముందే ఫిక్స్ అవ్వడం వల్లే ఎవరూ నోరు మెదపడం లేదు.

**- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం..**

సాధారణంగా ఒక ట్రాక్టర్ ఇసుక లేదా మట్టి అక్రమంగా తరలిస్తే వందల రూపాయల జరిమానా విధించే అధికారులు.. సుజాతనగర్‌లో వందలాది టిప్పర్లు కళ్లముందే తిరుగుతున్నా కళ్లు మూసుకోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.ప్రజలు, పర్యావరణ ప్రేమికులు ఫిర్యాదులు చేసినప్పుడు మాత్రం.. ఏదో నామమాత్రపు తనిఖీలు చేసి, ఒకట్రెండు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. లోపాయికారీ ఒప్పందాలు, నెలవారీ "మామూళ్ల" మత్తులో జోగుతూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- ఉన్నతాధికారులు స్పందించేనా..?**

ప్రభుత్వ సంపద దోపిడీకి గురవుతూ, పర్యావరణం దెబ్బతింటున్నా స్థానిక యంత్రాంగం పట్టించుకోకపోవడం దారుణం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు వెంటనే స్పందించి, సుజాతనగర్ మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి తోలకాలపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన ఎంతటి పెద్దవారినైనా కఠినంగా శిక్షి ంచాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గులాబీ పార్టీలో కలకలం..



**- "గూడెం" బీఆర్ఎస్‌లో లొల్లి...**

**- సన్నాహక సమావేశంలో రాఘవ అనుచరుల దాష్టికం**

**- సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జి తో వాగ్వాదం**

**- వద్దిరాజు చొరవతో జరిగిన ఘర్షణ నా...?**



**కొత్తగూడెం జూన్ 18 ప్రభాతవార్త :**

..మా పార్టీలో గ్రూపు రాజకీయాలు లేవు... మేమంతా ఒకటే కలిసిమెలిసి పనిచేస్తున్నాం రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని బీరాలు పలుకుతున్న గూడెం బి ఆర్ ఎస్.. లో లొల్లి మొదలైంది. ఇన్ని రోజులుగా నిశ్శబ్దంగా ఉన్న వర్గ పోరు ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. రాష్ట్ర నాయకుల సమక్షంలోనే రచ్చ రచ్చ జరిగింది. ఒక వర్గానికి ఇంకొక వర్గానికి మధ్య మాటల యుద్ధం కోర్టులు దాటింది. సభ్యత్వ నమోదు ప్రత్యేక సమావేశం రసాభాసగా మారింది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం వేదికగా గులాబీ శ్రేణుల్లో ఉన్న అసంతృప్తి బట్టబయలైంది. అంత సాఫీగా జరుగుతుందని అనుకున్న సమయంలో ఒక్కసారిగా గొడవ ముదిరి చిలికి చిలికి గాలివానగా మారినట్లు కారు పార్టీలో ఉన్న ఆసంతృప్తి రోడ్డున పడింది.

మాజీ మంత్రి కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమ వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవ పై ఉమ్మడి జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జి ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాఘవ నీ తీరు మార్చుకోవాలి అని ఎమ్మెల్సీ వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు సమావేశం రాసభాస గానే కొనసాగింది. వనమా రాఘవ పై ఎమ్మెల్సీ అసంతృప్తిని వ్యక్తం చేయడంతో ఆయన అనుచరులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. ఏకంగా కుర్చీలు ఎత్తి విరకొట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నచ్చచెప్పాలని చూసినా కాని ఎవరు వినిపించుకోలేదు. దీంతో కొత్తగూడెం క్లబ్ మొత్తం గందరగోళం నెలకొంది. అగ్రవేశానికి గురైన రాఘవ అనుచరులు ఎవరు ఎన్ని చెప్పినా వినిపించుకోలేదు.

**- రాఘవ తీరు మార్చుకో..**

వనమా రాఘవ నీ తీరు మార్చుకో అని సభ్యత్వ నమోదు సమావేశంలో అందరి ముందు జిల్లా ఇన్చార్జి ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో రాఘవ అనుచరులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు రాఘవకు మద్దతుగా సమావేశంలో అందరూ గందరగోళం సృష్టించారు ఒకానొక సమయంలో మాట మాట పెరిగిపోయి తమ ఆగ్రహాన్ని కంట్రోల్ చేసుకోలేక కుర్చీలను సైతం విరగొట్టారు. అందరికీ ఎదుట తమ నాయకుడిని తీరు మార్చుకోమని మందులించడం సరికాదని స్థానికంగా పార్టీ బలోపేతం కోసం రాఘవ చేస్తున్న కృషిని గుర్తించక పోయిన పర్వాలేదు కానీ ఇలా అందరి ముందు అవమానించడం సరికాదంటూ కార్యకర్తలు నిరసన తెలిపారు స్వయానా ఎంపీ వద్దిరాజు వచ్చి నక్ష చెప్పాలని చూసినా కానీ ఎవరు వినిపించుకోలేదు. ఎన్ని రోజులుగా ఎలాంటి గొడవలు కానీ గ్రూపు రాజకీయాలు కానీ లేవని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెబుతూ వస్తున్నారు తప్ప లో లోపల కార్యకర్తల్లో ఉన్న ఆగ్రహం ఇలా కట్టలు తెచ్చుకొని ఏకంగా రాష్ట్ర నాయకులు ఎదుట బయటపడిందని పలువురు చర్చించుకుంటున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం...

**కొత్తగూడెం టౌన్, జూన్ 18 ప్రభాతవార్త:**



జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థిని విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఎన్నో ఏర్పాట్లు చేశారు అందులో భాగంగా ఖాళీ కడుపుతో ఆకలితో విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో వచ్చి చదువు మీద ఏ జాగ్రత్త చూపలేక పోతున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని ఉదయం పౌష్టిక ఆహారం అల్పాహారంలో అందిస్తున్నారు. పథకాలను మధ్యాహ్నం భోజన పథకం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు 1, 100 కోట్ల వ్యయంతో విద్యార్థులకు అవసరమైన కిట్లును కూడా ప్రభుత్వం పంపిణీ చేసింది. మౌలిక సదుపాయాలు ప్రభుత్వ బడులను ప్రైవేటు కార్పోరేషన్ల పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దడం కోసం ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నారు అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలను అనుభవించి ఉన్నత స్థానంలో ఉండాలని మంచి చదువులు చదవాలని అన్ని రంగాలలో రాణించాలని తెలియజేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రంథపాలకురాలు మణిమృదుల, ఉపాధ్యాయులు సురేష్, గోపాల్, కృష్ణ ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కరాటే బెల్ట్ గ్రేడింగ్ వేడుక ఘనంగా నిర్వహణ

**పాల్వంచ టౌన్,జూన్ 18, ప్రభాతవార్త:**



ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రపంచ కరాటే సమాఖ్య (డబ్ల్యూకేఎఫ్) కరాటే బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ చంద్రశేఖర్, సీఐ కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్ట్ ప్రమోషన్లు అందజేశారు.జెస్సీ,హ్యారీలు పసుపు రంగు బెల్ట్‌ను పొందగా, మనుశ్రీ ఆకుపచ్చ రంగు బెల్ట్‌ను అందుకుంది.అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్న దితికా శ్రీకి ప్రత్యేక సన్మానం నిర్వహించి అభినందనలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సీనియర్ విద్యార్థులు హర్షిక, నీహాశ్రీ, హేమ విశేష సహకారం అందించారు.మీడియా,నిర్వహణ పరమైన ఏర్పాట్లలో రవికుమార్ సేవలు అందించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## మణుగూరులో భవిత్త భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18:**

మణుగూరు మండల కేంద్రంలోని ఎం.డి.ఓ కార్యాలయ ఆవరణలో రూ.3 లక్షల వ్యయంతో పునర్నిర్మించిన భవిత భవనాన్ని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, వారి కుటుంబాలకు మెరుగైన సేవలు అందించేందుకు భవిత కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం మరిన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. పునర్నిర్మించిన ఈ భవనం ద్వారా లబ్ధిదారులకు మరింత అనుకూల వాతావరణం, నాణ్యమైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి నరేష్, , ఎంపీవో



పల్నాటి వెంకటేశ్వరరావు , ఎంఈవో స్వర్ణ జ్యోతి, నాగశ్రీ, వీరు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల, టౌన్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్,పోడు సమస్యలపై వినతి

### - మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన ఆదివాసీ నాయకులు

**పినపాక,ప్రభాతవార్త,జూన్ 18:** జిల్లాలో గిరిజనులకు సంబంధించిన పలు కీలక సమస్యలపై తుడుం దెబ్బ నాయకులు మంత్రి సీతక్క,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కలిసి వినతిపత్రం సమర్పించారు.తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలెం కోటి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తి రాజు, జాతీయ ఉపాధ్యక్షుడు కోడేం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వీరాపురం ఇసుక రీచ్‌కు సంబంధించి ప్రస్తుతం రెండు గిరిజన సహకార సంఘాల మధ్య కొనసాగుతున్న వివాదాన్ని నిష్పాక్షికంగా పరిష్కరించాలని కోరారు.రెండు ఆదివాసీ సంఘాలకు సమన్యాయం జరిగే విధంగా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే పోడు భూముల సమస్యలు,గిరిజనుల జీవనోపాధి,ఏజెన్సీ ప్రాంతాల్లో వలసల ప్రభావం తదితర అంశాలను మంత్రి, ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు.పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రత్యేక



చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో శ్రీగిరి లక్ష్మి ్మ ఇసుక క్వారీ ట్రైబల్ లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు కూడా పాల్గొని వీరాపురం ఇసుక రీచ్‌కు సంబంధించిన తమ సమస్యలను వివరించారు.గిరిజన హక్కులు, జీవనోపాధి,పోడు భూముల పరిరక్షణకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారని గిరిజన నాయకులు తెలిపారు.

## మణుగూరులో వన మహోత్సవం

### - మొక్కలు నాటిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18:**

భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆయన గురువారం మణుగూరు మండలం హనుమాన్ టెంపుల్ రథంగుట్ట ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కనైనా నాటి, దాన్ని బాధ్యతగా పెంచాలని సూచించారు. చెట్ల పెంపకం ద్వారా వర్షపాతం



పెరగడంతో పాటు కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అటవీ శాఖ అధికారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోడు సమస్యను వెంటనే పరిష్కరించాలి

### - వలస గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి

### - తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మీడియం బాబురావు

**పినపాక,ప్రభాతవార్త,జూన్ 18:** గిరిజన సమస్యలపై రాజీ లేని పోరాటం కొనసాగించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మీడియం బాబురావు పిలుపునిచ్చారు.ఇ బయ్యారంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల మహాసభ నిర్వహించారు.సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎంపీ మీడియం బాబురావు ముఖ్య అతిథిగా హాజరై గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు,హక్కుల పరిరక్షణ,పోడు భూముల అంశాలపై మాట్లాడారు.మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజనులు,మహిళలు, యువకులు,సంఘం నాయకులు పాల్గొన్నారు.మహాసభకు ముందు సీతారాంపురం గ్రామం నుంచి ఇ బయ్యారం క్రాస్‌రోడ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.గిరిజనులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని తమ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కొమ్ము నృత్యాలు,జానపద కళారూపాలను ప్రదర్శించారు.డప్పుల మోతలు,సంప్రదాయ గీతాల నడుమ సాగిన ఈ ర్యాలీ స్థానిక ప్రజలను ఆకట్టుకుంది. గిరిజనుల ఐక్యత, సామాజిక చైతన్యాన్ని చాటిచెప్పే విధంగా ర్యాలీ కొనసాగింది.ర్యాలీ అనంతరం ఇ బయ్యారం క్రాస్‌రోడ్‌లోని కొమరం భీం విగ్రహం వద్దకు చేరుకున్న గిరిజనులు,నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గిరిజన హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన కొమరం భీం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పోరాటాలను కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం దుబ్బ గోవర్ధన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాసభలో గిరిజనుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మీడియం బాబురావు రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా పోడు భూముల సమస్య ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోవడం వల్ల వేలాది గిరిజన కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు.తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములపై హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులకు హక్కు పత్రాలు అందించి భూ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.గిరిజనులు నివసించే ప్రాంతాల్లో విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు ఇంకా అందుబాటులోకి రాలేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాల వరకు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన గ్రామాల్లో రహదారులు,తాగునీటి సౌకర్యం,విద్యుత్, ఆరోగ్య సేవలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.వలస గిరిజనుల సమస్యలపై కూడా మీడియం బాబురావు ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఉపాధి, జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన గిరిజనులు తమ గిరిజన హోదాను కోల్పోరని స్పష్టం చేశారు.వారు ఎక్కడ నివసిస్తున్నారనే కారణంతో కుల ధ్రువీకరణ పత్రాలు నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.అర్హులైన వలస గిరిజనులకు వెంటనే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి విద్య, ఉద్యోగాలు,రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గిరిజనుల భూమి,అటవీ,నీటి హక్కులను పరిరక్షించేందుకు సంఘటిత పోరాటాలు అవసరమని మీడియం బాబురావు అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడానికి గిరిజనులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.మహాసభలో గిరిజనుల హక్కుల సాధన, పోడు భూముల సమస్యల పరిష్కారం, వలస గిరిజనులకు న్యాయం కల్పించే అంశాలపై పలు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా దుబ్బా గోవర్ధన్, మండల కార్యదర్శిగా మడివి రమేష్ తో కూడిన కమిటీని ఎన్నుకున్నారు.




## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన అశ్వాపురం సీఐ ఎల్లయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18:**



అశ్వాపురం సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సిలివేరు ఎల్లయ్య గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేపాయం ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్ పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18:**



మణుగూరు క్యాంపు కార్యాలయంలో గురువారం బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామానికి చెందిన రెంటాల వీరస్వామికి రూ.44 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు బదిలీ

**పినపాక,ప్రభాతవార్త,జూన్ 18:**



మండల కేంద్రం లో గల మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు ఎంపీడీవోగా పదోన్నతి లభించింది. పది సంవత్సరాలకు పైగా మండలంలో సేవలందించిన ఆయన క్రమశిక్షణ,పనితీరు, ప్రజల పట్ల సానుకూల వైఖరితో మంచి అధికారిగా గుర్తింపు పొందారు. కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్న సమయంలోనూ అదనపు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పరిపాలనా వ్యవహారాలను ముందుకు నడిపించారు. మండల అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషించారు. పదోన్నతి పొందిన శ్రీనివాసరావుకు సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు అభినందనలు తెలియజేస్తూ ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పూసపల్లి నూతన గని సాధనకు కృషి చేద్దాం

ఇల్లందు అర్బన్,జూన్ 18, ప్రభాతవార్త:

పూసపల్లి నూతన గని సాధన కోసం గురువారం ఇల్లెందు పట్టణంలోని పెన్షనర్ల భవనంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, పూసపల్లి ప్రాజెక్టు ఇల్లెందు ప్రాంత భవిష్యత్తుకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు అమలులోకి రాకపోతే ఇల్లెందు పట్టణం తన అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాంతీయ ఉపాధి అవకాశాల పెంపు, సింగరేణి సంస్థ అభివృద్ధి, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఈ ప్రాజెక్టు అవసరమని సమావేశం ఏకగ్రీవంగా అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో అన్ని కార్మిక సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి విస్తృత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ప్రస్తుత సమావేశానికి హాజరు కాని ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ సంఘాల నాయకత్వాలను తదుపరి సమావేశానికి హాజరుకావాలని కోరుతూ, సమావేశానికి హాజరైన సంఘాల తరఫున లేఖ పంపించాలని తీర్మానించారు. అలాగే పూసపల్లి




ప్రాజెక్టు సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ నెల 27న మరోసారి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో టీజీబీకేఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, జీఎల్‌బీకేఎస్ నాయకులు జె. సీతారామయ్య, జీఎల్‌బీకేయూ నాయకులు కె. విశ్వనాథ్, బీఎంఎస్ నాయకులు నాయిని సైదులు, టీయూసీఐ నాయకులు ఎస్.కే. యాకుబ్ షావలి, హెచ్ఎంఎస్ నాయకులు బాల ప్రసాద్ పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ కార్మిక సంఘాల నాయకులు కొక్కు సారంగపాణి, కందగట్ల సురేందర్, కొప్పుల శ్రీనివాస్, పోశం బాబు తదితరులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు జీవో 6 ప్రకారం వేతనాలు అమలు చేయాలి

ఇల్లందు అర్బన్, జూన్ 18, ప్రభాతవార్త:




గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెం.6 లేదా జీవో నెం.60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళనల్లో భాగంగా గురువారం ఇల్లెందు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఎంపీడీవో చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 12,732 గ్రామపంచాయతీల్లో సుమారు 54,200



మంది ఆన్‌లైన్‌లో నమోదైన కార్మికులతో పాటు మరో 6,000 మంది నమోదుకాని కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీల పారిశుద్ధం, ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ కార్మికుల ఇన్సూరెన్స్ గడువు ముగిసిందని, వెంటనే రెన్యువల్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో అమలులో ఉన్న 73 షెడ్యూళ్లను రద్దు చేసి మూడు జోన్లుగా విభజిస్తూ కొత్త వేతనాలను ప్రకటించిందని, అందుకు సంబంధించిన జీవో నెం.6ను విడుదల చేసి గెజిట్ కూడా ప్రచురించిందని గుర్తు చేశారు. రాష్ట్రానికి పేరు ప్రతిష్ఠలు తీసుకొస్తున్న వేలాది మంది గ్రామపంచాయతీ కార్మికులను కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి జీవో6 ప్రకారం పెంచిన వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామపంచాయతీల పరిధిలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలని, ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లక్ష్మణ్, గోపి, రాధాకృష్ణ, వీరన్న, వేముల గురునాథం, రామచంద్రు, సీతయ్య, నాగేష్, రాజాలు పాల్గొన్నారు.

# 28వ డివిజన్‌లో ఘనంగా అంగన్వాడీ బడి బాట

**- పిల్లల నమోదు పెంచాలి : కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి**

కొత్తగూడెం టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :

రెండున్నర ఏళ్ల నుంచి ఐదేళ్లలోపు పిల్లల పేర్లు నమోదు చేయించేందుకు అమ్మమాటఅంగన్వాడీ బాట అనే బడిబాట చేపడుతున్నట్లు కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ రైటర్ బస్తి గొల్లగూడెంలో గురువారం బడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు పౌష్టకాహారంతో పాటు ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారని తెలిపారు. బడిఈడు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఐదేళ్లు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని




స్పష్టం చేశారు. అమ్మమాట అంగన్వాడీ బడిబాటఖి పేరుత అంగన్వాడీ కార్యకర్తలు ఇల్లిల్లూ తిరిగుతూ రెండున్నరేళ్ల చిన్నారులను గుర్తించి వారిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. సూపర్‌వైజర్: సరోజిని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్పీ ప్రభ, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, సౌజన్య, నాగమణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# బంజారా సంఘాల జేఏసీ హర్షం

**- నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన వీరు నాయక్**

లక్ష్మీదేవిపల్లి, జూన్ 18 ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన చైర్మన్, డైరెక్టర్లను నియమించడం పట్ల బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా వైస్ చైర్మన్ వీరు నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం లక్షీ ్మదేవిపల్లి మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ బానోత్ లాల్ సింగ్‌తోపాటు డైరెక్టర్లు మాళోత్ అశోక్ బాబు, అజ్మీరా అమ్రు నాయక్, తేజావత్ రవి కుమార్, ఇస్లావత్ హరిలాల్ లను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరునాయక్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా లక్షలాది మంది బంజారాలు నివసిస్తున్నారని, వారిలో అత్యధికమంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన కమిటీని నియమించడం శుభసూచకమన్నారు. నామినేటెడ్ పదవులకు జిల్లా నుండి బంజారాలను ఎంపిక చేయడం పట్ల యావత్ బంజారాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ పదవులు బంజారాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని, ప్రభుత్వంపై నమ్మకం కల్పించిందన్నారు. జిల్లాలో ఏ ఒక్క బంజారా వ్యక్తి ప్రజాప్రతినిధిగా పదవుల్లో లేకపోవడంతో తమ యొక్క ఉనికిని కాపాడుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ సందర్భంలో కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లుగా లంబాడా సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించడం హర్షించతగ్గ విషయమని చెప్పారు. నియామకానికి కృషి చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో బంజారాలు రైతులుగా జీవిస్తున్న క్రమంలో వారికి ప్రాతినిధ్యం వహించేందుకుగాను బంజారాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉన్నత పదవి కల్పించినట్లుగా భావిస్తున్నామన్నారు. ఉన్నతవిద్యను అభ్యసించి, వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన లాల్‌సింగ్ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తారని ఆకాంక్షి ంచారు. భవిష్యత్తులోనూ బంజారాలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాళోత్ శివ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజి నాయక్, భారతీయ బోర్ బంజార పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గా ప్రసాద్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు భట్టు హుస్సేన్ నాయక్, సేవాలాల్ సేన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ జిల్లా కార్యదర్శి వేణు, హాతీరాం, గణేష్, మాళోత్ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఓటర్ల సవరణ-బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

**- పార్టీ శ్రేణులకు హరిప్రియ నాయక్ పిలుపు**

ఇల్లందు అర్బన్, జూన్ 18, ప్రభాతవార్త:



ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సును ఈ నెల 21న ఆదివారం ఉదయం 9 గంటలకు ఇల్లెందు పట్టణంలోని ఐతా ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ తెలిపారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, శాసన మండలి సభ్యులు తాత మధుసూదన్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు, ఇల్లెందు నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి చాడ కిషన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై అవగాహన కల్పించడంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే లక్ష ్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గంలోని 284 బూత్‌లకు సంబంధించి ప్రతి బూత్‌కు ఇద్దరు చొప్పున మొత్తం 578 మంది బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సభ్యత్వ నమోదు సమన్వయకర్తలు, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, మాజీ టౌన్, మండల అధ్యక్షులు, టౌన్ మరియు ఐదు మండలాల విభాగాల నాయకులు, మహిళా విభాగం, యువజన విభాగం, అనుబంధ సంఘాల ప్రతినిధులు సమయపాలన పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.

## భూక్య బాల్య మృతి పట్ల..వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనీషా లక్ష్మి నివాళి.

*ఏన్కూరు, జూన్ 18, ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ..వైరా మాజీ ఎమ్మెల్యే దివంగత బానోతు మదన్లాల్ వీరాభిమాని అయినా భూక్య రామ్ చందు తండ్రి భూక్య బాల్య మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనీషా లక్షి ్మ సంతా పం వ్యక్తం చేస్తూ నివాళి అర్పించారు.మండల పరిధిలోని భీమ్లా తండా గ్రామానికి చెందిన భూక్య బాల్య అనారో గ్యంతో బాధపడుతూ మృతి చెందాడు.మృతదేహాన్ని బానోతు మనీషా లక్షి ్మ సందర్శించి పూలమాలలు వేసి ఘన ముగా నివాళులర్పించారు.అనంతరం మండల పరిధిలోని ఎర్రబోడు



తండా..రాయ మాదారం..రాజలింగాల..శ్రీ రాంపురం..సూర్య తండా..మరస కుంట..రాంనగర్ తండా..మూల పోచారం..నెమలిపురి గ్రామాలలో బానోతు మ నిషా లక్షి ్మ పర్యటించారు.కార్యకర్తలను. .నాయకులను ఆమె కలుసుకున్నారు.గ్రామస్తులతో కొంతసేపు ఆమె ము చ్చటించారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మనీషా లక్షి ్మ మాట్లాడుతూ..బలమైన నాయకత్వ ము..చైతన్యవంతమైన కార్యకర్తలే ఉద్యమానికి అసలైన బలం అని ఆమె అన్నారు.బీఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో..సమిష్టిగా పని చేయాలని నాయకుల కు ఆమె పిలుపునిచ్చారు.వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తన తండ్రి అయిన దివంగత బానోతు మదన్ లాల్ ఆశయాలను..అడుగుజాడలను అనుసరిస్తూ ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని ఆమె అన్నారు.ని యోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకో వడం వారి సమస్యలను అడిగి తెలుసుకోవడమే తన ఏకైక లక్ష ్య మని ఆమె స్పష్టం చేశారు.కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలని పేర్కొంటూ ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆమె అన్నా రు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజల కష్ట సుఖాలను..బాగోగులను స్వయంగా తెలుసుకుం టున్నానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జారా సాంబయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెంపాటి మాధవరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, అజ్మీర రైలు,చీటి ముత్తయ్య, బానోతు రమేష్, బుల్లయ్య, పుల్లయ్య,దావీదు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మిరప విత్తనాల ప్యాకెట్ల విక్రయాలు

**84 ప్యాకెట్లను సీజ్ చేసిన కామేపల్లి ఏవో తారా దేవి, పోలీస్ సిబ్బంది**

**బాధ్యులైన ఇరువురి పై కేసు నమోదు ఎస్సై పి.శ్రీకాంత్**

*కామేపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో ఎటువంటి అనుమతులు లేకుండా మిరప విత్తనాల ప్యాకెట్లను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తుండగా అట్టి విత్తన ప్యాకెట్లను మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది గురువారం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.అందుకు సంబం ధించిన వివరాలు ఎస్సై పి.శ్రీకాంత్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాకు చెందిఉప్పుటూరి వెంకట అప్పారావు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మిరప విత్తన ప్యాకెట్లను మద్దులపల్లి కి చెం దిన జె.శ్రీను ద్వారా కారులో వచ్చి రైతులకు విక్రయిస్తుండగా వారి వద్ద నుండి 84 మిరప విత్తనాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.రైతులకు రసీదులు ఇవ్వకుండా ఎక్కువ ధరకు విక్రయిస్తున్నందున సీజ్ చేశారు.ఈ సంఘటన వివరా లు పేర్కొంటూ మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా విక్రయదారుడు వెంకట అప్పారావు, అతనికి సహకరిస్తున్న శ్రీను పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.




## దమ్మపేట చిరు వ్యాపారులకు అభయహస్తం

### పంచాయతీ స్థలంలో షాపుల నిర్మాణానికి ముగ్గు పోసిన పాలకవర్గం

*దమ్మపేట, జూన్ 18: ప్రభాతవార్త*

దమ్మపేట గ్రామ పంచాయతీకి చెందిన స్థలంలో షాపుల నిర్మాణానికి ఇప్పటికే గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి ఉంది. గురువారం భూమి పూజ నిర్వహించి షాపులు నిర్మాణం చేయుటకు ఇంజనీర్ చే ముగ్గు పోశారు. 9 సం.ల క్రితం వరకు ఇట్టి స్థలంలో సంత నిర్వహించబడేది. ప్రస్తుతం సంత కొట్టులు రాజీవ్ గాంధీ సెంటర్ వైపు మళ్ళడం తో ఖాళీగా



ఉన్న ఇట్టి పంచాయతీ ప్రదేశంలో కొత్తగా ఏర్పడిన పంచాయతీ పాలకవర్గం దృష్టి సారించి శుభ్రం చేయించి, షాపులు నిర్మాణం కొరకు గ్రామ పెద్దల సమక్షంలో మొత్తం 19 షాపులకు ముగ్గు పోశారు. ఈ సందర్భంగా కార్యదర్శి బండి అనంత్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా దమ్మపేట ప్రధాన రహదారి ఇరువైపుల గల డ్రైనేజీలపై ఆక్రమణ చేసిన వ్యాపారులకు నోటీసులు పంపించి ఖాళీ చేయాలని చెప్పడంతో పూర్తిగా డ్రైనేజీ షాప్ లు నిర్వహిస్తున్న వ్యాపారులు తమకు ప్రత్యామ్నాయ స్థలం కావాలి అని సర్పంచ్ ని కోరినందున 19 షాపులకు లాటరీ ద్వారా లీజు కేటాయింపు అధికారిక నిబంధనలు తప్పనిసరి తో లీజు వ్యవధి, నెలవారీ అద్దె చెల్లింపులు, మరియు నిర్వహణ నియమాల పై త్వరలో ఎవరైతే పూర్తిగా డ్రైన్ల పై వ్యాపారం చేస్తున్న వారికి ముందుగా అవకాశం అని తెలియజేశారు. జూన్ 20 వ తేదీన దమ్మపేట ప్రధాన రహదారికి ఇరువైపుల డ్రైన్ల ఆక్రమణలను జే. సి.బి తో తొలగిస్తామని చెప్పారు. ఇప్పటికే పలు మార్లు ప్రతీ షాప్ యజమానికి నోటీస్లు ఇచ్చామని, మైక్ పెట్టి ప్రచారం చేశాం అని, ఇక అవకాశం ఇవ్వలేము అని డ్రైన్ పై నుండి రోడ్డు మధ్యలో షాప్ బోర్డు లు కూడా తొలగించాలి అని తెలియజేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, గ్రామస్తులు పగడాల రాంబాబు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, గోపి, ముక్తేశ్వరరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష ్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి ఏవో ఎస్ ఐ..

*తల్లాడ జూన్ 18:ప్రభాతవార్త*

ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలను డీలర్లు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏవో ఎండి తాజుద్దీన్ ఎస్సై ఎన్ వెంకటకృష్ణ హెచ్చరించారు ఈ సీజన్ కు సంబంధించి అధికారులు తొలి విడత ఎరువులు పురుగుమందులు అసోసియేషన్ అధ్యక్షుడు నంబూరు మోహన్ రావు దుకాణాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు స్టాకును పరిశీలించి సూచనలు చేశారు రైతులు ప్రభుత్వ అనుమతి కలిగిన లైసెన్స్ దుకాణాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తన ప్యాకెట్లపై కంపెనీ పేరు వంగడం పేరు లాక్ నెంబర్ మొలక శాతం గడువు తేదీ ఉత్పత్తి తేదీ పరిశీలించాలని రైతులను కోరారు నకిలీ నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతున్నారని రైతులు కూడా అత్యాశకు పోయి తక్కువ ధరకు విత్తనాలు వస్తున్నాయని కొని మోసపోవద్దని వారు కోరారు విత్తనాలు కొనుగోలు చేశాక రైతులు తప్పకుండా రసీదు తీసుకోవాలని కోరారు






## మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*దమ్మపేట జూన్ 18 ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజనం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం పదివేల రూపాయలు వేతనం పెంచి అమలు చేయాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల మెనూ చార్జీలు 25 రూపాయలకు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం




భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓ జగపతికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ వంట కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో గత 24 సంవత్సరాల నుండి పనిచేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కనీస వేతనాలు ఇవ్వటం లేదని అన్నారు. ఇప్పటి మెనూ ను పాఠశాలలో విద్యార్థులకు వండి పెట్టాలంటే పెరిగిన ధరలతో సాధ్యపడదని అన్నారు. వంట గ్యాస్ కు మధ్యాహ్నం భోజనం పథకంలో బడ్జెట్ నిధులు కేటాయించకపోవడం వలన గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో వంటలు ఎలా చేస్తారని అన్నారు. వంట గ్యాస్ కు కోడిగుడ్లకు ప్రభుత్వమే పాఠశాలలకు నేరుగా సరఫరా చేయాలని రాజకీయ ఒత్తులకు లోబడకుండా పాతవారిని తొలగించకూడదని,వంట కార్మికులకు గుర్తింపు కార్డులు రెండు జతల యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు , మధ్యాహ్న భోజన వర్కర్ సీనియర్ మండల అధ్యక్షురాలు సత్యవతి కార్యదర్శి శ్రీదేవి రోజా జయలక్షి ్మ సుగుణ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిగజారుడు మాటలు మానుకోవాలి

*అశ్వారావుపేట రూరల్ 18 ప్రభాతవార్త*

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు బట్టి విక్రమార్క లపై మాజీమంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలను మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, తీవ్రంగా ఖండించారు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే, ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి ఆరోపణల నుంచి దృష్టి మరల్చేందుకే ప్రతిపక్షాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాయని, ప్రజల నుంచి పొంగులేటిని దూరం చేయడం కేటీఆర్ కు సాధ్యం కాదన్నారు. ఇటువంటి దిగజారుడు విమర్శలు మానుకోవాలని, నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పొంగులేటిని విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి సత్యనారాయణ రాంబాబు లక్షీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు



## ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వద్దు.

**ఏన్కూరు రైతు వేదిక భవనంలో**

**బిఎల్ఓలు..బిఎల్ఎలు..సర్పంచులతో సమావేశం.**

**సర్పంచులు కూడా బాధ్యత వ్యవహరించాలి.**

**ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ.**

*ఏన్కూరు, జూన్ 18, ప్రభాతవార్త:*

ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా..క్షేత్రస్థాయిలో అధికారులు..ప్రజాప్రతి నిధులు పూర్తి సమన్వయంతో వ్యవహరించాలని ఆమె ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆదేశించారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని రైతు వేదిక భవనము నందు ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్ 2026)కార్యక్రమంలో భాగంగా..బి.ఎల్.వో.లు..బి.ఎల్.ఎ.లు. గ్రామపంచాయతీ సర్పంచులతో ఆమె సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్య క్రమా న్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆమె సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమ గ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.జూన్ 25వ తేదీ నుంచి..జులై 24వ తే దీ వరకు బిఎల్ వోలు.. బిఎల్ఏలు..ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూ ర్తిస్థాయిలో ధ్రువీకరించాలని ఆమె ఆదేశించారు.ఓటరు నమోదు..సవరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు బిఎల్ వోలు..బిఎల్ఏలు..మరియు గ్రామ సర్పంచులు ఒకరికొకరు సహకరించుకోవాలని ఆమె సూచించారు.ఒకే కుటుం బానికి చెందిన సభ్యులందరికీ ఒకే పోలింగ్ బూత్ లేదా..ఒకే వార్డులో ఓటు ఉండేలా చూడాలని ఆమె స్పష్టం చేశా రు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఓ టు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.ఓటర్ల జాబితాలో తప్పులకు ఆస్కారం లేకుండా అక్రమాలు నివారించడానికి పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.కొత్తఓటర్ల నమోదు మార్పులు చేర్పులు..మరియు తొలగింపులు ప్రక్రియలో ప్రజా ప్రతినిధులు బాధ్యతయుతంగా వ్యవహరించాలని అధికారుల కు సహకరించాలని ఆమె కోరారు.అర్హులందరికీ ఓటు హక్కు ఉండేలా జాగ్రత్తలు తీ సుకోవాలని ఆమె అన్నారు.ప్ర తి బూత్ స్థాయిలో ఉన్న ఓటర్లకు రెండు ఎన్యుమారేషన్ ఫారాన్ని ఇస్తారని..సంబంధిత ఓటర్లు ఆ ఫారాలను నిం పి స్వయంగా బిఎల్ఓలకి ఇవ్వాల్సి ఉంటుందని ఆమె అన్నారు.ఫారం సమర్పించని పక్షములో ఓటు హక్కు కో ల్పోయే అవకాశం ఉండవచ్చని..అందువల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బిఎల్ వోలకు ఫారం అందించాలని ఆమె కోరారు ఏ ఒక్క ఓటరు జాబితా నుండి తొలగించకుండా ఉండటానికి క్షే త్రస్థాయిలో బిఎల్ ఏలకు గ్రామపంచాయ తీ సర్పంచ్లు సహకరించాలని ఆమె అన్నారు.ఎన్యుమారేషన్ ఫారాన్ని నింపడంలో ఓటర్లకు బిఎల్ వోలు..బిఎల్ ఏ లు పార్టీలకు సంబంధించిన ఓటర్లు సహకరించాలని ఆమె కోరారు.గైర్హాజర్..చనిపోయిన ఓటర్ల గుర్తింపులో బిఎల్ వో లకు ఆయా రాజకీయ పార్టీలు బిఎల్ ఏలకు సహకరించాలని ఆమె అన్నారు. వయస్సును క్యాటగిరి వారిగా వి భజించుకుని చేయడం వలన పని సులువు అవుతుందని ఆమె సూచించారు.మ్యాపింగ్..అన్ మ్యాపింగ్..అనా మాలిస్ లిస్టులో ఎటువంటి తప్పులు లేకుండా తయారు చేయాలని ఆమె ఆదేశించారు.సర్టిఫికెట్లు లేని వారిని గుర్తించి..సర్టిఫికెట్లు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.అనంతరం క్లస్టర్ స్థాయి జీవనోపాదుల భవన కేంద్రంలో కొత్తగా ప్రారంభించ బోయే పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ను ఆమె పరిశీలించారు.హాస్టల్ చుట్టూ పరి సరాలను ఆమె స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శేషగిరిరావు,ఎంపీడీవో భాగ్యశ్రీ, ట్రైనర్లు వి ష్ణువర్ధన్ రెడ్డి,చం ద్రప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు**

**అభివృద్ధి పనుల పై ప్రచారం జరగాలి**

**30 లక్షలకు పైగా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

**వైరా ఎమ్మెల్యే**

*కారేపల్లి జూన్ 18 ప్రభాతవార్త*

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని జరిగిన అభివృద్ధి పనులపై విస్తృత ప్రచారం జరగాలనివైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో 15 లక్షల రూపాయలతో చేపట్టనున్న డ్రైనేజీ పనులు 15 లక్షల రూపాయలతో వివో బిల్డింగు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రామాలయం వద్ద రెండు లక్షల రూపాయలతో చేపట్టనున్న ఐమాక్స్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదారం గ్రామంలో ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశం మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశం వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న మొక్కజొన్న రైతులకు ప్రయోజనం చేకూరాలని సంకల్పంతో కొనుగోలు చేసిందన్నారు.గత10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం మొక్కజొన్నలు కొనుగోలు చేయలేదని విషయాన్ని గమనించాల్సిందిగా కోరారు.మాదారం కొనుగోలు కేంద్రం ద్వారా 709మంది రైతులలో మాదారం కొనుగోలు ద్వారా 309రైతులకు చెందిన రెండు కోట్ల 83 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతులకు ప్రయోజనం చేకూర్చే క్రమంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమంతో గ్రామాలు బాగుపడ్డాయి అని చెప్పారు. వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందనీతెలిపారు. ఈ పథకం తో లబ్ధి పొందిన పేదలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. మహిళలను లక్షాధికారులను చేసే దిశగా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఈ సభలో మాదారం సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో రైతులకు ఉపయోగపడే విధంగా పలు రహదారుల ప్రతిపాదనలను అందజేస్తున్నామని వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నిరుపేద జంగా కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, మాదారం సర్పంచ్ అజ్మీరా సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పగడాల మంజుల, బానోతు రామ్మూర్తి, మేదరి టోనీ, పెద్దబోయిన ఉమాశంకర్, హీరాలాల్,అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఆదివాసి పేరుతో లంబాడీలు చేసే బస్సు యాత్రను అడ్డుకుంటాం

**ఆదివాసు లహక్కుల పోరాట సమితి**

*కారేపల్లి జూన్ 18 ప్రభాతవార్త*

ఈ నెల 25 వ తేదీ నుండి ఆదివాసీల పేరుతో లంబాడీలు చేసే బస్సు యాత్రను అడ్డుకుంటామని ఆదివాసీల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గురువారం వారు మాట్లాడుతూఆనాడు పెద్దలు మహానుభావుడు బిఆర్ అంబేద్కర్ ర్రాజ్యగములో ఎస్ టి ఆర్డర్ 1950లో ప్రత్యేక ఆర్టికల్ 342 244ద్వారా 100!!రిజిర్వషన్ పొందాలని





ర్రాజ్యగములో చట్టలు చేయబడ్డాయి కానీ ఇప్పటికి హక్కులు ఆదివాసుల దరికి చేరడం లేదన్నారు. ఆదివాసులకు ఎస్టీ రిజర్వేషన్ ఎవరు ఇచ్చింది కాదని ఆదివాసి వీరుల పోరాటం వల్ల వచ్చిన రిజర్వేషన్ ,టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివాసి గిరిజన ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సు యాత్ర నిర్వహించాలని ఈ నెల 25న టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ నిర్ణయించడాన్ని ఆదివాసులు అందరు కూడాతీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారురాజ్యాంగం లోని ఐదవ షెడ్యూల్ పేరా(1) ప్రకారం షెడ్యుల్ ప్రాంత విద్య ఉపాధి రాజకీయ ఉద్యోగాలన్నీ 1950 ముందు నుంచి స్థిర నివాసం కలిగి ఉన్న ఆదివాసి తెగలకు మాత్రమే వివిధ శాఖలలో ఉద్యోగాలు నింపబడాలి కానీ మైదాన ప్రాంతంలో ఎస్టీలుగా కోన సాగుతున్న లంబాడీలు షెడ్యూల్ ఏరియాలో వచ్చి స్థానిక తహసీల్దారుల దగ్గర నుంచి అక్రమంగా ఏజెన్సీ సర్టిఫికెట్లు పొంది రాజకీయ బలంతో ఉద్యోగాలు దోచుకుంటున్నారన్నారు. రాజకీయ నాయకుల బలంతో బస్సు యాత్రల పేరుతో అసలైన ఆదివాసులం మేమే అని చెప్పుకునే స్థాయికి వచ్చారని అందుకోసమే ఆదివాసులందరూ కూడా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు.. ఈ కార్యక్రమంలోతుడుందెబ్బ ఉపాధ్యక్షులు ,పులసం భద్రం డివిజన్ అధ్యక్షులు ఉండం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నకిలీ విత్తనాలు మరియు ఎరువులు పురుగుమందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

*వైరా టౌన్ జూన్ 18 (ప్రభాతవార్త)*

రైతుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ ఏవో మంజూమ్ ఖాన్, వైరా ఎస్సై రామారావు తెలిపారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడానికి వ్యవసాయ, పోలీస్ శాఖలు సంయుక్తంగా వైరా లోని తాడిపూడి లో ముమ్మర తనిఖీలు చెప్పట్టారు. విత్తన దుకాణాలు, గోదాములు, రవాణా కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...రైతుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, రైతుల కష్టార్జిత సంపాదనను దోచుకునే నకిలీ వ్యాపారులపై పోలీస్, వ్యవసాయ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.వైరా పరిసర ప్రాంతాల రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పరిణశ్రీ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి జూన్ 18 ప్రభాతవార్త:
సత్తుపల్లి మండలం సత్యనారాయణ పురం గ్రామం లో గుజ్జుల సుజాత, రాంబాబు ల లకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడంతో అట్టి గృహాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు గురువారం ప్రారంభించారు. ఇందిరమ్మ పాలనలోనే పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. సొంతంగా నిర్మించుకున్న లబ్ధిదారులు సుజాత, రాంబాబులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కొద్దిసేపు ఎమ్మెల్యే ముచ్చటించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ ధారావతు సునీత కృష్ణ ,ఉపసర్పంచ్ చిన్నశెట్టి మాధవ రావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుమ్మల అప్పారావు, నాయకులు శ్రీనివాస్, సుభాని, , ఇందిరమ్మ కమిటీ, గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు..






## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం...

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి...**

సత్తుపల్లి జూన్ 18 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో సహకారం అందిస్తున్న తరుణంలో, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు విచారకరమైనవి గాబిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరు రామలింగేశ్వర రావు పేర్కొన్నారు. కిషన్ రెడ్డి తన రాజకీయ జీవితమంతా ప్రజాసేవకు అంకితం చేస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర నిధుల సాధన, జాతీయ ప్రాజెక్టుల అమలుకు నిరంతరం కృషి చేస్తున్నారని గురువారం నంబూరు పత్రికలకు వివరించారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ, రైల్వే అభివృద్ధి, పర్యాటక రంగ ప్రోత్సాహం, కేంద్ర సంస్థల ఏర్పాటు వంటి అనేక అంశాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు.రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉంది. కానీ రాజకీయ ప్రయోజనాల కోసం ఒక కేంద్రమంత్రిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని విమర్శించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణం కాదని నంబూరు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న పరిపాలనా వైఫల్యాలు, ఎన్నికల హామీల అమలులో ఉన్న జాప్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీ నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం సరైన విధానంకాదన్నారు.తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పరస్పర సహకారంతో పనిచేయాలి. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం, రాష్ట్ర పురోగతి అనే లక్ష్యంతో ముందుకు సాగడంఅవసరం.భవిష్యత్తులో వ్యక్తిగత విమర్శలకు బదులుగా అభివృద్ధి అంశాలపై నిర్మాణాత్మక చర్చ జరగాలని, రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని నంబూరు రామలింగేశ్వర రావు కోరారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

సత్తుపల్లి జూన్ 18 ప్రభాతవార్త:
సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ లోనిఅంబేద్కర్ నగర్, కిష్టారం గ్రామంలో గురువారం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ అధికారి ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్, కిష్టారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రాజెక్టు అధికారి సునీల్ వర్మ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి కిష్టారం, అంబేద్కర్ నగర్ కాలనీకి సంబంధించిన ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించు కొన్ని వారికి కావలసిన మందులను సింగరేణి సంస్థ ఉచితంగా అందజేసింది. గ్రామస్తులకు వివిధ రకాలపరీక్షలుచేసిఉచితంగామందులు పంపిణీ చేయడం జరిగింది. ఈశిబిరానికిసింగరేణి వైద్యులు డాక్టర్ వరుణ్ , వెల్ఫేర్ ఆఫీసర్ (ఇన్చార్జ్) కె శ్రీనివాస్ , కిష్టారం సర్పంచ్ శ్రీమతి నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు, కిష్టారం గ్రామ పెద్దలు నరకుల అప్ప రావు పాల్గొన్నారు.




## సమ్మె నోటీసుతో దిగివచ్చిన యాజమాన్యం...

**- జూన్ 25న హైదరాబాద్‌లో ఆర్ఎల్‌సీ సమక్షంలో చర్చలు..**

**- ఏఐటీయూసీ నేత మిరియాల రంగయ్య..**

సత్తుపల్లి జూన్ 18 ప్రభాతవార్త:
సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంపై గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసు ప్రభావంతో ఎట్టకేలకు యాజమాన్యం దిగివచ్చింది. కార్మికుల పెండింగ్ సమస్యలు, ఆందోళనలపై చర్చించేందుకు ఈ నెల 25న హైదరాబాద్‌లో రీజినల్ లేబర్ కమిషనర్ (ఆర్ఎల్‌సీ) సమక్షంలో జరిగే చర్చలకు హాజరుకావాలని ఏఐటీయూసీనియాజమాన్యం ఆహ్వానించిందని ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య అన్నారు.అయితే చర్చల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదని, కార్మికుల సమస్యలకు స్పష్టమైన పరిష్కారం చూపకపోతే సమ్మె తప్పదని ఏఐటీయూసీ హెచ్చరించింది.గురువారం ఉదయం సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య మాట్లాడుతూ, సమ్మె హెచ్చరిక ఫలితంగానే యాజమాన్యం చర్చలకు రావాల్సివచ్చిందన్నారు.చర్చలు ఫలప్రదంగా లేకపోతే ఎప్పుడైనా సమ్మెకు వెళ్లేందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం సత్తుపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,సమ్మె నోటీసు ఇచ్చిన వెంటనే యాజమాన్యం చర్చలకు ముందుకు రావడం ఏఐటీయూసీ పోరాట పటిమకు నిదర్శనమని అన్నారు. అయితే కార్మికుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.హామీలు కాదు, పరిష్కారాలే కావాలి అని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్ల కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. కార్మిక సంక్షేమం, సంస్థ భవిష్యత్ అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి కీలక అంశాల కంటే రాజకీయ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సింగరేణి మనుగడకే ప్రమాదం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డు కేసులు, అలియాస్ పేర్ల మార్పులు, పెర్క్స్ పై ఇన్‌కమ్ ట్యాక్స్ తొలగింపు, సొంత ఇంటి స్థలాల కేటాయింపు, డిపెండెంట్ ఉద్యోగాలు తదితర అంశాలపై అనేకసార్లు చర్చలు జరిగినప్పటికీ ఆచరణలో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో యాజమాన్యం నిరక్ష్య వైఖరి అవలంబిస్తోందని రంగయ్య విమర్శించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొత్త కోల్ బ్లాకుల కేటాయింపు, కొత్త బొగ్గు గనుల ప్రారంభం, సంస్థ విస్తరణ, భవిష్యత్ తరాలకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఒకవైపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలని ఒత్తిడి చేస్తూ, మరోవైపు సంస్థ భవిష్యత్తుకు అవసరమైన విస్తరణ చర్యలను నిరక్ష్యం చేయడంసరికాదన్నారు.యూనియన్‌తో జరిగిన అధికారిక సమావేశాల్లో అంగీకరించిన అనేక డిమాండ్లు ఇప్పటికీ అమలు కాకపోవడం వెనుక రాజకీయ జోక్యమే కారణమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, సత్తుపల్లి కార్యదర్శి నమ్మద్రాలనంధాకర్, నర్సాయ్య ప్రకాష్, దారబీమయ్య ,నర్సింహారావు, ఉపేంద్రచారి, బాలసుబ్రమణ్యం, సుధాకర్, భరణి, కిషోర్, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు, కౌలు రైతులకు యూరియా పంపిణీ చేయాలి

పెనుబల్లి, జూన్ 18, ప్రభాతవార్త:
పట్టాదార్ పాస్ పుస్తకాల తో సంబంధం లేకుండా రైతులకు, కౌలు రైతులకు యూరియా పంపిణీ చేయాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పెనుబల్లి మండలంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండిస్తున్న వరి ధాన్యం ప్రతి రకం వడ్లకి 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని, కేవలం సన్న రకాల ధాన్యానికి బోనస్ ఇస్తాం అనడం సరికాదన్నారు. నకిలీ ఎరువులు నకిలీ విత్తనాలను గుర్తించి సంబంధిత విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని రైతులందరికీ నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందేలా ప్రభుత్వం పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. యూరియా యాప్ సంబంధం లేకుండా రైతుల పంట పొలాలకు సరిపడా ముందస్తుగా స్టాక్ ను నిలువ చేసుకోవాలన్నారు. గత ఖరీఫ్ సీజన్లో రైతులు 32 వేల టన్నుల యూరియాను వినియోగించారని, యూరియా కోసం నాన ఇబ్బందులు పడ్డారన్నారు. అటువంటి పరిస్థితులు లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కజొన్న పండించిన రైతులకు నేటికీ వారి ఖాతాల్లో డబ్బులు సమకూరలేదని వెంటనే జమ చేయాలన్నారు. రైతుబంధు విడతలతో సంబంధం లేకుండా ఏకకాలం గా రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ రైతు సంఘం కార్యదర్శి రావుల రాజబాబు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిట్టిమోదుల కృష్ణయ్య, రైతు సంఘం నాయకులు చిలుకూరు వెంకటేశ్వరరావు, కర్రీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.




## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పట్టాల పంపిణి

కల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త:
కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, లక్ష్మీపురం, రఘునాథపాలెం గ్రామాలకు చెందిన 5 గురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పట్టాలను గురువారం సత్తుపల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, ప్రభాకర్ చౌదరి, కల్లూరు టౌన్ అధ్యక్షులు అక్బర్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రపురంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం

పెనుబల్లి, జూన్ 18, ప్రభాతవార్త:
పెనుబల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం లంకపల్లి పాఠశాల విద్యార్థినులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు.



# రూ.750 కోట్లతో గోడౌన్ నిర్మాణాలు

**వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం**

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడి**

*నేలకొండపల్లి, జూన్ 18 (ప్రభాతవార్త) :*

రాష్ట్రంలో రూ.750 కోట్లతో నూతనంగా గోడౌన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ లోని గోడౌన్ లను ఆయన సందర్శించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. స్టాక్ రికార్డుల ప్రకారం నిల్వలు ఉన్నాయా, లేదా అని క్షేత్ర స్థాయిలో ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు



మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 50 కేంద్రాలలో 7.50 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థం ఖలిగిన గోడౌన్ లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. మరో 25 కేంద్రాలలో 2.50 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థం కలిగిన గోడౌన్ ల నిర్మాణాలు త్వరలోనే చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఏడాది లోపు 10 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థం కలిగిన గోడౌన్ లను నిర్మించి వినియోగంలోకి తీసుకురానున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర రాజధానిలో ప్రముఖ కంపెనీలకు ఈకామర్స్ గోడౌన్ లకు రూ.70 కోట్ల తో 23 ఎకరాలలో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా వెంకటాయపాలెం లో మిర్చి కోల్డ్ స్టోరేజీ నిర్మాణం ను త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. 5 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 15 లక్షల టన్నుల వరకు సంస్థ నిర్మాణాలు చేపట్టేందుకు కార్యచరణ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ చేసుకునేందుకు సంస్థ గోడౌన్ లను నిర్మిస్తుందన్నారు. గోడౌన్ లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడి**

*నేలకొండపల్లి, జూన్ 18 (ప్రభాతవార్త):*

రైతుల అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ నందు భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సు ప్రారంభానికి ముందు ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం, జరిగిన సదస్సులో ముఖ్య అతిథి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచాలని, ఉద్యాన పంటలు వేసుకొని ఎక్కువ దిగుమతులు సాధించాలని చెప్పారు. రైతులు పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు వినియోగించాలని చెప్పారు. పంటల సాగు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను, యాజమాన్య పద్ధతులను ఆయన రైతులకు వివరించారు. పంట మార్పిడి పద్ధతులను అనుసరించడం వల్ల స్థిరమైన ఆదాయంను రైతులు పొందవచ్చునని ఆయన చెప్పారు. యూరియా వాడకం తగ్గించడం లాంటి అంశాల పై ఆయన రైతులకు సమగ్రంగా వివరించారు. సాగునీటినీ పొదుపుగా వాడుతూ, ప్రత్యామ్నాయ పంటల ద్వారా లాభాలు గడించాలని, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల పై కూడా దృష్టి సారించి రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆయన చెప్పారు. అనంతరం, ఎరువుల కంపెనీలు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పచ్చ తిరపతయ్య అధ్యక్షత వహించిన ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి బి.సరిత, కూసుమంచి ఏడిఏ సతీష్, మండల వ్యవసాయ అధికారి యం. రాధ, పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ వైస్ చైర్మన్ తెల్లగొర్ల చిన్న లింగస్వామి, కోశాధికారి దండ రవీంద్రబాబు, సొసైటీ ప్రతినిధులు గెల్లా జగన్ మోహన్ రావు, నంచర్ల దేవి ప్రసాద్, దేవరశెట్టి లక్ష్మణరావు, వెల్లం పల్లిశ్రీనివాసరావు, యల్లమద్ది లెనిన్, కోదూరు వెంకటా చారి పొన్నగాని శ్రీనివాసరావు, ఏటుకూరి వెంకటరామారావు, బండారుపల్లి నాగేశ్వరరావు, మచ్చ రఘుపతిరావు, వల్లంచెట్ల భాస్కరరావు, షేక్.ఖాసీ ఒసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# యోగా నిత్యజీవితంలో భాగం కావాలి..

**ప్రభుత్వ హోమియో వైద్యురాలు జ్యోతి**

*కూసుమంచి, జూన్ 18 (ప్రభాతవార్త) :*

యోగాను రోజువారీ జీవన విధానంలో ఒక భాగం స్వీకరించాలని ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యురాలు పోరిక జ్యోతి, యోగా



శిక్షకురాలు మాధవి పేర్కొన్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక హోమియో వైద్యశాలలో గురువారం అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుంచి అధిగమించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కూసుమంచి పంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి, గ్రామస్తులకు యోగా పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఐ.రామకృష్ణ, వి.రాధాకుమారి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## లాభదాయకమైన జాతి చేపలనే పెంచాలి..

*కూసుమంచి, జూన్ 18 (ప్రభాతవార్త) :*

మత్స్యపరిశోధనస్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్యశాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ షెడ్యూల్ ట్రైబ్, షెడ్యూల్ క్యాస్ట్ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో చేపల పెంపకం, యాజమాన్య పద్ధతులు అను అంశంపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం గురువారం



విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమములో నిర్మల్, ఆదిలాబాద్, నల్గొండ, పెద్దపల్లి, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుంచి 25 మంది మత్స్యకారులు హాజరైనట్లు పాలేరు పరిశోధనా స్థానం శాస్త్రవేత్త ఎం శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యశాస్త్రవేత్త బి. రవీందర్ మాట్లాడుతూ..భవిష్యత్ కార్యాచరణ, జలాశయాలలో ఉండే వివిధ రకాల నీటి కలుపు మొక్కల నిర్మూలన గురించి తెలంగాణ మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. పి. శాంతన్న జలాశయాలలో చేప పిల్లలను విడుదల చేయాలంటే వాటికి సమాన పరిమాణం, ఒకే రంగు, ఒకే సైజు, మరుకైన వ్యాధులు లేకుండా ఉండాలని తెలిపారు. బి. దివ్య మాట్లాడుతూ..జలాశయాలలో పెంచదగిన చేప జాతుల గురించి తెలుపుతూ రోహు, బొచ్చే, బంగారు తీగ, ఫంగాస్ చేపలు, పులస లాంటి చేప జాతులను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.

## ఆరు పాఠశాలలు, 267 దరఖాస్తులు
## త్రీమేన్ కమిటి దరఖాస్తుల పరిశీలన.

*నేలకొండపల్లి, జూన్ 18 (ప్రభాతవార్త):*

పూర్వ ప్రాథమిక విద్య కోసం నేలకొండపల్లి మండలం లోని ఆరు పాఠశాలలను ఎంపిక చేశారు. వాటిలో పని చేసేందుకు అవసరమైన ఇన్స్ట్రక్టర్స్, ఆయాల ఎంపిక కోసం దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో త్రీమేన్ కమిటి యం.యర్రయ్య (ఎంపీడీఓ), పి.రాంప్రసాద్ (తహశీల్దార్), బీ.చలపతిరావు (యంఈవో) లు దరఖాస్తు లను పరిశీలించారు. అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. సర్టిఫికేట్ల ను పరిశీలించారు. మండలం లోని రాయగూడెం, భైరవునిపల్లి, నాచేపల్లి, సింగారెడ్డిపాలెం, చెరువుమాధారం, పైనంపల్లి పాఠశాలలకు టీచర్లు, ఆయా లు కలిపి మొత్తం 267 మంది దరఖాస్తులు చేశారు. వీరి ఇంటర్వ్యూ రాత్రి వరకు కొనసాగింది. త్రీమేన్ కమిటి పూర్తి స్థాయిలో స్క్రీనింగ్ అనంతరం జాబితాను ఆర్డీవో కు పంపించనున్నట్లు కమిటి ప్రతినిధులు తెలిపారు.






# బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

**నాయకన్ గూడెం సర్పంచ్ కంచరి సైదమ్మ**

*కూసుమంచి, జూన్ 18 (ప్రభాతవార్త) :*

నాయకన్ గూడెంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని నాయకన్ గూడెం గ్రామ సర్పంచ్ కంచరి సైదమ్మ కొండల్ పిలుపునిచ్చారు. గురువారం ప్రాథమిక పాఠశాల నాయకన్ గూడెం నందు



విద్యార్థులకు ప్రభుత్వంచే సరఫరా చేయబడిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అమ్మవడి వంటిదని, పైసా ఖర్చు లేకుండా ఆంగ్ల మాధ్యమంలో క్రమశిక్షణ కలిగిన విలువలతో కూడిన విద్య అందిస్తున్నారని, కాబట్టి గ్రామ ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారోజు భీష్మాచారి, మాజీ సర్పంచ్ కంచర్ల వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జహంగీర్ షరీఫ్, గ్రామ పెద్దలు కంచర్ల లక్ష్మారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చెట్ల ఉపేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పారుపల్లి స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు మండవ నర్సయ్య, రమాదేవి, నాగేందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతీ పేదవాడికి పీఎస్ఆర్ ట్రస్టు భరోసా

*నేలకొండపల్లి, జూన్ 18 (ప్రభాతవార్త):*

ప్రతీ పేదవాడి కుటుంబానికి పీఎస్ఆర్ ట్రస్టు భరోసాగా నిలుస్తుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్టు నుంచి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. మృతుల కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ట్రస్టు ఆర్థిక సహాయంను అందించారు. ఈ సందర్భంగా శాఖమూరి రమేష్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయంను అందిస్తున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఆర్థిక సహాయంను అందిస్తానన్నారని అన్నారు. వారికి మంత్రి అండగా నిలుస్తారని అన్నారు. కోనాయిగూడెం లో జరిగిన ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు నంబూరి రామారావు, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, చెరుకుపల్లి ఉపేందర్, ఆనం వెంకటరెడ్డి, తిగుళ్ల భవాని, వడ్లమూడి నర్సయ్య, మండది నాగశ్రీను, పుల్లోజి ప్రభుదాసు, కర్ల అశోక్, బోయిన కొండలు, అప్పారావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గాల్లో డ్రైవింగ్.. గాడి తప్పుతున్న యువత

**ఇల్లందులో మైనర్ డ్రైవింగ్‌కు అడ్డుకట్ట వేయాలి**

**తల్లిదండ్రుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం**

**యువత భవిష్యత్తుతో చెలగాటం**

**అతివేగం, ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రజల్లో భయం**

**పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

ఇల్లందు, ప్రభాతవార్త

ఇటీవలి కాలంలో ఇల్లందు పట్టణంలో మైనర్ డ్రైవింగ్ ఆందోళనకర స్థాయికి చేరుకుంది. "రయ్... రయ్..." అంటూ ద్విచక్ర వాహనాలపై అతివేగంగా దూసుకుపోతున్న మైనర్ల కారణంగా ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ప్రధాన రహదారులు, కాలనీలు, బస్తీలు, పాఠశాలల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా వాహనాలు నడుపుతున్న మైనర్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. పట్టణంలో ఇటీవల ప్రధాన రహదారులకు బీటీ రోడ్లు వేయడంతో వాహనాల వేగం మరింత పెరిగింది. ఈ పరిస్థితిని కొందరు మైనర్లు తమ సరదాగా మార్చుకుని రేసింగ్‌లు, స్టంట్లు చేస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టుతున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు లైసెన్స్ లేకుండానే బైకులు నడపడం సాధారణంగా మారింది.



### గారాబమే గండం అవుతోంది

పిల్లలు అడిగారని, స్నేహితులందరూ బైక్ నడుపుతున్నారని, తమ బిడ్డకు కూడా వాహనం ఇవ్వాలనే భావనతో కొందరు తల్లిదండ్రులు చట్టాలను విస్మరిస్తున్నారు. అయితే క్షణిక ఆనందం కోసం ఇచ్చే ఆ వాహనం భవిష్యత్తులో కుటుంబానికి పెద్ద విషాదాన్ని మిగల్చే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. మైనర్ వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే కేవలం ఆ బాలుడిపైనే కాదు, వాహనం ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఒక ప్రమాదం కారణంగా ఒక కుటుంబం మాత్రమే కాదు, రెండు కుటుంబాలు జీవితాంతం బాధపడే పరిస్థితి ఏర్పడుతుంది. యువతకు కనువిప్పు అవసరంసోషల్ మీడియా ప్రభావంతో వేగంగా బైక్ నడపడం, సైలెన్సర్లు మార్చి అధిక శబ్దాలు చేయడం, వీడియోలు తీసి ప్రచారం చేయడం కొంతమంది యువతలో ఫ్యాషన్‌గా మారింది. కానీ రోడ్డు రేసింగ్‌లు,



స్టంట్లు వీరత్వానికి గుర్తులు కావు. అవి ప్రమాదాలకు ఆహ్వానం పలికే చర్యలు మాత్రమే. ఒక చిన్న తప్పిదం జీవితాంతం వెంటాడే విషాదంగా మారుతుందని యువత గుర్తించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనపై పర్యవేక్షణ పెంచి, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

### చట్టం ఏమి చెబుతోంది?

18 సంవత్సరాలు నిండిన వారికే వాహనం నడిపే అర్హత ఉంటుంది. లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరం. మైనర్ వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తారు. రూ. 25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చు. తల్లిదండ్రులకు లేదా వాహనం ఇచ్చిన వ్యక్తికి జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ప్రమాదంలో ప్రాణనష్టం జరిగితే మరింత కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలిప్రజల అభిప్రాయం ప్రకారం ఇల్లందు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వాహనాలను స్వాధీనం చేసుకోవాలి. ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి విద్యార్థులు, తల్లిదండ్రులకు చట్టాలపై అవగాహన కల్పించాలి. అలాగే ప్రధాన రహదారులపై అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి అతివేగాన్ని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. తల్లిదండ్రులే మొదటి బాధ్యత వహించాలి పిల్లల భద్రత, భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంటుంది. ప్రేమ పేరుతో మైనర్లకు వాహనాలు ఇవ్వడం కాదు, బాధ్యత నేర్పించడం నిజమైన ప్రేమ. ఒక ప్రమాదం జరిగిన తర్వాత పశ్చాత్తాపపడటంకంటే ముందే జాగ్రత్తలు తీసుకోవడం మంచిది.

### మైనర్లు బైక్ నడిపితే కఠిన చర్యలు: తాటిపాముల సురేష్ ఎస్ హెచ్ ఓ, ఇల్లందు.



మైనర్లు బైక్ నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని వాహన యజమానిపై చట్టరీత్యా కేసు నమోదు అవుతుందని అన్నారు. వాహనాలకు భారీ శబ్దాలు వచ్చే సైలెన్సర్లను విని యోగిస్తే బైక్ సీజ్ చేస్తామన్నారు. నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు

# వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధికి పోలీసు శాఖ కృషి



**భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్**

దుమ్ముగూడెం ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలం లోని వలస గొత్తి కోయ గ్రామాలైన గద్దమడుగు గోత్తికోయ గుంపు కొత్తపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ జిల్లాలోని వలస ఆదివాసీల సంక్షేమం అభివృద్ధి కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారుగంజాయి మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలను గ్రామస్తులకు వివరించి ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లుగాని వినియోగిస్తున్నట్లుగాని తెలిస్తే సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయ వలసిందిగా కోరారు ఓటీపీలు ఎవరికి షేర్ చేయవద్దని అనవసర లింకులు క్లిక్ చేయవద్దని సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించాలని రోడ్డు భద్రత పై అవగాహన ఉండాలని పలు సూచనలు చేశారు అనంతరం గ్రామ ప్రజలకు గృహ అవసర వస్తువులను పిల్లలకు పలకలు పుస్తకాలను పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య ఎస్సై జగన్మోహన్ చారి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# అధికారిక ఇసుక ర్యాంపుల నుంచే సరఫరా జరగాలి

**భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

సొసైటీ సభ్యులు అధికారికంగా నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపుల నుంచే ఇసుక సరఫరా జరగాలని, మైనింగ్ అధికారులు, సొసైటీ సభ్యుల అనుమతి లేకుండా గోదావరి ఇసుకను తరలించడం, ఇష్టానుసారంగా ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసి నిల్వలు చేయడం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ హెచ్చరించారు. గురు వారం ఉదయం సారపాక పరిధిలోని తాళ్లగొమ్మూరు గోదావరి పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇసుక నిల్వలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులతో మాట్లాడిన ఆయన, సోంపల్లి అధికారిక ఇసుక ర్యాంపుల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు, అలాగే అనుమతులు లేకుండా ఇసుకను నిల్వ చేస్తున్నట్లు తమ దృష్టికి రావడంతోనే ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అధికారికంగా సొసైటీ నిర్వహించే ఇసుక ర్యాంపుల నుంచే



ఇసుక సరఫరా జరగాలని, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు గోదావరి ఇసుక నిల్వలు ఉన్న ప్రాంతాల్లో కంచెలు లేదా కందకాలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే గోదావరి కరకట్ట ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్ శాఖల సిబ్బంది 24 గంటలపాటు నిఘా ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాను నిరోధించాలని సూచించారు. సొసైటీ సభ్యుల అనుమతి లేకుండా అనధికారికంగా ఇసుక తరలించే వాహనాలను వెంటనే సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్తులో కూడా ఎప్పటికప్పుడు ఇసుక ర్యాంపులను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని పేర్కొన్న ఆయన, అధికారిక ర్యాంపులు నిర్వహిస్తున్న సొసైటీ సభ్యులు నిబంధనలకు లోబడి పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ తనిఖీలలో డిటి సమ్మయ్య అదనపు ఎస్ఐ రామ్మూర్తి ,రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధుర ఫలాలు..విష తుల్యాలు..!

**పండ్లను మాగ పెట్టేందుకు రసాయనాల వినియోగం..?**

**భవిష్యత్తులో ప్రమాదం అంటున్న వైద్య నిపుణులు.**

*ఏన్కూరు, జూన్ 18, ప్రభాతవార్త :*

ఆహారములో పండ్లకు అధిక ప్రాధాన్యత ఉంది.మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే..ప్రతిరోజు ఒక యాపిల్ పండు తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన పనిలేదని ఆహార..వైద్య నిపుణులు సూచిస్తున్నారు.ప్రాణాంతకమైన రసా యనాలతో మాగ పెట్టిన అరటి పండ్లను తింటే వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లాల్సిందే అన్నది నేటి మాట.పచ్చికాయ లను సైతం రసాయనాలు కలిపి మాగేయడంతో పండ్లు ప్రజల పాలిటి శాపంగా మారాయని చెప్పవచ్చు.మరికొన్ని పండ్లకు రంగుల కోసం రసాయనాలను వాడుతున్నట్లు తెలుస్తోంది.నిత్యం తినే కూరగాయలలో మితిమీరిన రసా యనాలను పిచికారి చేయడం వల్ల అవి విషతుల్యంగా మారి పలు రకాల చర్మవ్యాధులకు కారణమవుతున్నాయి.

**పాత పద్ధతులకు స్వస్తి :**

పాత కాలంలో పాతకాయలను మాగ బెట్టేందుకు సహజ సిద్ధంగా బోధ గడ్డిలో పెట్టి మాగ పెట్టేవారు.ప్రస్తుత కాలం లో అలాంటివి కనిపించడం లేదు.పలు పట్టణాలలో నుండి పచ్చికాయలను రసాయనాలతో మాగబెట్టి గోడౌన్లలో రసాయనాలు కలిపి తక్కువ సమయంలో మాగిన పండ్లు లాగా మారుస్తున్నారు. అనంతరం వాటిని చిరు వ్యాపా రుల దగ్గరకు చేరవేస్తున్నారు.చిరు వ్యాపారులు గ్రామాలలోకి వెళ్లి ప్రజలకు విక్రయిస్తుంటారు.





**విషపూరిత అవశేషాలతో పండ్లు :**

ప్రజలు ప్రతి రోజు భుజించే అరటి..యాపిల్..ద్రాక్ష..దానిమ్మ..జామ..నారింజ..పైనాపిల్ సీజన్లోకి వచ్చే మామిడి..కర్బూజా..తదితర పండ్లు విష తుల్యమవుతున్నాయని ఓ అంతర్జాతీయ సంస్థ సర్వేలో తేలినట్లు తెలుస్తుంది.వీటి తోపాటు రైతులు పండించే టమాటా..చిక్కుడు.. బీరకాయ..కాకరకాయ ..క్యాబేజీ..క్యారెట్ ..బంగాళదుంప..అన్ని కూరగాయలు కూడా మోతాదుకు మించి రసాయన మందులను వినియోగించడం వల్ల పట్టణ.. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పండ్లు.. కూరగాయలు కాంతివంతంగా ఉండేందుకు కోసం కొన్ని రసాయనాలు స్ప్రే చేస్తున్నారు. సహజ సిద్ధంగా సీజన్లో మాత్రం దొరికే సీతాఫలం..నేరేడు అడవుల్లో లభించే కొన్ని పండ్లు తప్ప మిగతావన్నీ రసాయన అవశేషాలున్నవే అని చెప్పవచ్చు.

**ప్రమాదకర రసాయనాలతో :**

పండ్లను మొదటగా ఓ క్రిమికల్ పౌడర్ ను నీటిలో కలిపి ఒక యంయల్ చొప్పున వేస్తారు.ఆ నీటిలో పచ్చి కాయల ను ముంచిన తర్వాత ఎథిలిన్ కాల్షియం కార్బైడ్ తదితర రసాయనాలను నీటిలో వేస్తే దాని నుంచి గ్యాస్ ఉత్పత్తి అవుతుంది. ఓ గదిలో కాయలను ఉంచి ఈ గ్యాస్ ను వదిలి ఆ గదిలోకి గాలి పోకుండా చేస్తారు.మరోవైపు వేపర్ ట్రీట్మెంట్ పేరిట కాయలను బందీ చేసిన గదిలోకి విషపూరితమైన గ్యాస్ ను నింపుతారు.దీంతో 24 గంటల్లో పచ్చి కాయలు సైతం రంగు మారి..మాగిన పండ్లు లాగా తయారవుతున్నాయి.పండ్ల లోపల కలర్ కోసం స్ప్రేలు ద్వారా కెమికల్స్ ను వాడుతున్నారు.వీటిని తిన్నవారు రోగాల బారిన పడాల్సిందేనని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**రసాయనాలతో క్యాన్సర్ కారకాలు:**


వైద్యులు నంద్యాల బాలకృష్ణ. రసాయనాలు కలిగిన పండ్లు చాలా ప్రమాదకరం.వీటిని వాడటం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. రసాయనాలు వేసిన పండ్లు తీపి లేకపోవడంతో పాటు..కాంతి వంతంగా ఉంటాయి.కార్బైడ్ తో పండిన పండ్లు పైన మచ్చగా ఉన్న లోపల పచ్చిగా ఉంటాయి.అలాగే వాటిపై నల్లటి మచ్చలు త్వరగా వస్తాయని వైద్యులు నంద్యాల బాలకృష్ణ సూచిస్తున్నారు.

# పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో జిల్లాకు ఒరగబెట్టింది ఏమీ లేదు

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడి**

*నేలకొండపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:*

పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ఖమ్మం జిల్లాకు ఒరగబెట్టింది ఏమీ లేదని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాయల నాగేశ్వర మాట్లాడుతూబి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లాకు చెందిన మంత్రుల మీద, ప్రభుత్వం మీద



అవాకులు, చవాకులు పేలడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.కేటీఆర్ వ్యాఖ్యలు ప్రజలు చీదరించుకునే విధంగా ఉన్నాయని విమర్శించారు.ముగ్గురు మంత్రులు జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రం లోనే ఖమ్మం జిల్లా నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నారని ఆయన తెలిపారు.బి.ఆర్.ఎస్ నాయకులు చెవులు ఉండి వినలేక, కళ్ళు ఉండి చూడలేక పోతున్నారని ఆయన విమర్శించారు.జిల్లాలో కేటీఆర్ ఏ గ్రామంలో అయినా పర్యటించి లబ్ధిదారుల ద్వారా వారికి కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో తెలుసుకోవలన్నారు. ఆవిషయంలో అయినా చర్చకు సిద్దమని ఆయన సవాల్ చేశారు.బి.ఆర్.ఎస్ పార్టీ హయంలో పాలేరు నియోజకవర్గము లో శంకుస్థాపన చేసి వదిలేసిన వాటిని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పూర్తి చేస్తున్నారని ఆయన తెలిపారు.బి.ఆర్. ఎస్ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, బచ్చలకూరి నాగరాజు, నెల్లూరి భద్రయ్య, రాయపూడి నవీన్, పసుపులేటి ఉపేందర్, పసుపులేటి శ్రీలత, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజనీ, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, మేళ్లచెరువు నాగేశ్వరరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదారం బి క్యా తండా పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం

*కారేపల్లి జూన్ 18 ప్రభాతవార్త*

సింగరేణి మండలం మాదారం భిక్య తండా ప్రాథమిక పాఠశాలల్లో గురువారంసామూహిక అక్షరభాసం కార్యక్రమండైరీల ఆవిష్కరణ. పిల్లలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదారం హెచ్ఎం బానోత్ పాపులాల్ అప్పాయి గూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ లు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తో పాటు ఉదయం అల్పాహారం ఉచిత పుస్తకాలు 21 రకాల వస్తువుల కిట్టు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదారం పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ నాగేశ్వరరావు అంగన్వాడి టీచర్లు తుమ్మలపల్లి అనంతమ్మ జమీల బేగం పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి, ప్రధాన ఉపాధ్యరాలు వనజ,ఉపాధ్యరాలు శోభారాణి, వార్డు సభ్యులు వాంకుడోత్ రమేష్, మాలోత్ విజయ, అజ్మీరా మమత, అంగన్వాడీ టీచర్ రాజమణి , అజ్మీరా సురేష్, రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే

*కారేపల్లి, జూన్18 ప్రభాతవార్త*

సింగరేణి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండ్ల జగన్నాధంస్వరూపా దంపతుల కుమారుడు ఉపేందర్ సౌజన్య వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూర రాంబాబు పెద్ద బోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ వీర ప్రతాప్, సర్పంచ్ బాణోత్ హిరాలాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్, మూడ్ కిషోర్, తదితరులు ఉన్నారు.



# మద్దులపల్లి లో అనంతుల లక్ష్మమ్మ మృతినివాళులర్పించిన సర్పంచ్ నాగమణి

**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

*కామేపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో అనంతుల లచ్చమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందింది.ఆమె మృతదేహా నికి సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ మండల నాయకులు కాట్రాల రాంబాబు, సామ మోహన్ రెడ్డి గురువారం పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి సర్పంచ్ నాగమణి రూ.5000 ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాట్రాల కోటయ్య,కడారి సైదులు,మొర్రిమేకల నాగ య్య,సత్తి బాబు, సామ రామిరెడ్డి, రాజ శేఖర్ అనంతుల, గ్రంధి కృష్ణ,హాకీ విశ్వనాథం,మిట్టపల్లి గణేష్,మిట్టపల్లి వెంక టేశ్వర్లు,నాగుబండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# నిజమైన అర్హులకు రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లో తొలి ప్రాధాన్యత

*కామేపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:*

నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల రెండో విడతలో తొలి ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి,సర్పంచ్ ఇట్ట శ్రీనివాసరావు అన్నా రు.కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు.పండుగ వాతావరణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో కలిసి లాంఛనంగా ప్రారంభిం చారు.అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రజా పాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఆదుకుంటుందన్నారు.గుడిసెలు లేని తెలంగాణగా మార్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గుడిసెల గుర్తింపుకు ప్రత్యేక సర్వే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రం లో సుమారు 75 వేల మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నట్లు వి వరించారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద మ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు వ్యవసా య మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, కొమ్మినేపల్లి, ఊట్కూరు, గోవింద్రాల సర్పంచులు దారావత్ అనురాధ, ఈసం హనుమంతరావు, బానోత్ కమలా దేవయ్య, ముచ్చర్ల ఉపసర్పంచ్,కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య, పాలే నాగేశ్వరరావు, చామంతుల విశ్వ నాథం,సపావట్ శంకర్, తోటకూరి శ్రీనివాసరావు, కొనకంచి నాగేశ్వం రావు, హెచ్చు బ్రహ్మం, సీతయ్య ,సోమ య్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

